




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

ఆదివారం 12 అక్టోబర్ 2025 పేజీలు 8




## సూపర్ జీఎస్టీ, సేవింగ్స్‌పై షాపింగ్ ఉత్సవాన్ని విజయవంతంగా నిర్వహించాలి

8

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించాలి



వివరాలు 4లో




జి.కొండూరు పిహెచ్‌సి ప్రాంగణంపై

## నిర్లక్ష్యం

వివరాలు 4లో

విజయవాడ - సింగపూర్ మధ్య

# ఇండిగో సర్వీస్



- స్థానిక ప్రజల అవసరాన్ని తీర్చిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు
- విజయవాడ వాసులకు హామీ ఇచ్చి కొద్ది రోజుల్లోనే సర్వీసు ఏర్పాటు
- విజయవాడ అభివృద్ధికి హద్దులు చెరిపేసిన రామ్మోహన్ నాయుడు, త్వరలో మరిన్ని గ్లోబల్ సిటీలకు కనెక్టివిటీ
- రామ్మోహన్ నాయుడు కృషికి కృతజ్ఞతలు తెలుపుతున్న విజయవాడ వాసులు

వివరాలు 2లో

# సేంద్రీయ వ్యవసాయం చేయాలి

- నూతన వ్యవసాయ పద్ధతులను అవలంబించాలి
- ఆయిల్ ఫామ్, కొరమేను సాగుచేసి అధిక ఆదాయం పొందాలి
- కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



వివరాలు 2లో...



విజయవాడను మోడల్ అభివృద్ధి నియోజకవర్గంగా తీర్చిదిద్దే దిశగా

# మరో కీలక అడుగు

- విజయవాడ నియోజకవర్గ అభివృద్ధికి ఎన్ఐఆర్డిపిఆర్ - కేశినేని ఫౌండేషన్ ఒప్పందం
- తొలి విడతలో ఏ.కొండూరు, పెనుగంచిప్రోలు, ఇబ్రహీంపట్నం మండలాల ఎంపిక
- సుస్థిర వ్యవసాయం, ఉపాధి సృష్టి, నైపుణ్యాభివృద్ధి ప్రధాన లక్ష్యాలు

**విజయవాడ, అక్టోబర్ 11, మేజర్ న్యూస్ :** విజయవాడ పార్లమెంటు నియోజకవర్గాన్ని దేశంలోనే ఒక మోడల్ అభివృద్ధి నియోజకవర్గంగా తీర్చిదిద్దే దిశగా మరో కీలక అడుగు పడింది. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ పంచాయతి రాజ్,

మిగతా 2లో

# విలువలతో కూడిన విద్యను అందించండి

## ఎన్నికల ముందు ఇచ్చిన మెగా డీఎస్సీ హామీ నెరవేర్చాం : మంత్రి కొల్లు రవీంద్ర

**పామర్రు మేజర్ న్యూస్ :** నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులు విలువలతో కూడిన విద్యను అందించడం ద్వారా తమ వృత్తికి న్యాయం చేయాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర విజ్ఞప్తి చేశారు. మెగా డీఎస్సీ 2025లో జిల్లా నుండి ఎంపికైన ఉపాధ్యాయులకు పామర్రు లోని ప్రగతి విద్యాసంస్థల ప్రాంగణంలో నిర్వహించిన రెసిడెన్షియల్ ఇండక్షన్ ట్రైనింగ్ కార్యక్రమం ముగింపు సందర్భముగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు నూతన డిఎస్సి ద్వారా 16 వేల మందికి పైగా ఉపాధ్యాయుల నియామకం చేపట్టటం జరిగిందన్నారు. ఇందుకు నిరుద్యోగ యువత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి లోకేష్ లకు రుణపడి ఉంటుందన్నారు. రాష్ట్రంలో దాదాపు రెండు లక్షల మంది ఉపాధ్యాయులు చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో నియమింపబడిన వారే అనే విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్న సమయంలో తప్ప మిగిలిన పాలనలో ఉపాధ్యాయ నియామకాలని చేపట్టకుండా తాత్సారం చేశారని విమర్శించారు. గత ఐదేళ్ల పాలనలో అయితే జగన్మోహన్ రెడ్డి విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేశారని, ఉపాధ్యాయులను మద్యం దుకాణాల వద్ద కాపలాగా నియమించిన ఘనతను దక్కించుకున్నారని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం నిర్వహించిన మెగాడీఎస్సీ ఇతర రాష్ట్రాలకు ఆదర్శప్రాయంగా నిలుస్తుంది అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదన్నారు. గతంలో ఉపాధ్యాయుల బదిలీల కోసం పైరవీలు నడిచేవని, అవకాశం లేని వారు తీవ్ర ఇబ్బందులు పడేవారని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యాక బదిలీలలో కూడా పారదర్శకతను ప్రవేశపెట్టారన్నారు. తద్వారా ఉపాధ్యాయులు తాము కోరుకున్న ప్రాంతానికి బదిలీ అయ్యే అవకాశం కలిగిందన్నారు. నూతన ఉద్యోగ

2లో



# విజయవాడ - సింగపూర్ మధ్య ఇండిగో సర్వీస్

**స్థానిక ప్రజల అవసరాన్ని తీర్చిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు**

**విజయవాడ వాసులకు హామీ ఇచ్చి కొద్ది రోజుల్లోనే సర్వీసు ఏర్పాటు.**

**విజయవాడ అభివృద్ధికి హద్దులు చెరిపేసిన రామ్మోహన్ నాయుడు, త్వరలో మరిన్ని గ్లోబల్ సిటీలకు కనెక్టివిటీ.**

**రామ్మోహన్ కృషికి కృతజ్ఞతలు తెలుపుతున్న విజయవాడ వాసులు**



**విజయవాడ బ్యూరో, అక్టోబర్ 11, మేజర్ న్యూస్ :** విజయవాడ – సింగపూర్ మధ్య నూతన విమాన సర్వీస్‌ను ఇండిగో సంస్థ ప్రారంభించనుంది. ఈ సేవను విజయవాడ నగర ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంలో కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కీలకమైన పాత్ర పోషించారు. తాజాగా ఈ సర్వీసుకు సంబంధించి వివరాలను రామ్మోహన్ నాయుడు మీడియాకు వెల్లడించారు. విజయవాడ నుండి వారానికి మూడు సార్లు మంగళ, గురు, శనివారాల్లో ఈ సర్వీసు ఉండనుందని.. ఈ నవంబర్ 15 నుండి ఈ ఇండిగో విమాన సర్వీసు ప్రారంభం కానుందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. విజయవాడ నుండి సింగపూర్ లోని ఛాంగీ విమానాశ్రయాల మధ్య నేరుగా వారానికి మూడు సార్లు ఈ విమాన సర్వీసు స్థానికులకు సేవలందించనుంది. కాగా ఇదే సర్వీసు విషయమై ఈ సంవత్సరం జులై 28వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సింగపూర్ పర్యటన సమయంలో ప్రస్తావన వచ్చినట్టు రామ్మోహన్ నాయుడు గుర్తు చేశారు. ప్రవాసాంధ్రుల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు.. వందరోజులలోనే సర్వీసును ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు. స్వర్ణాంధ్ర 2047లో ప్రవాసాంధ్రుల పాత్ర అత్యంత కీలకమైనదని రామ్మోహన్ నాయుడు తెలిపారు. చంద్రబాబు నాయుడు.. తన విజన్ ను స్పష్టంగా అమలుచేస్తున్న నేపథ్యంలో విమానయాన అవసరాలు పెరగనున్నాయని.. భవిష్యత్ లో కోటికి పైగా ప్రవాసాంధ్రులు ప్రయాణాలు జరిపే అవకాశం ఉండటంతో ఇంటర్నేషనల్ కనెక్టివిటీని మరింత విస్తృతం చేస్తామని రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. ప్రజలు, వ్యాపారవేత్తలు, విద్యార్థుల అవసరాలను పరిగణనలోకి తీసుకుని ఈ విమాన సర్వీసును అందుబాటులోకి తీసుకువచ్చారు. పౌర విమానయాన అభివృద్ధిలో విప్లవాత్మక ముందడుగుగా విజయవాడ ప్రాంతవాసులు, ప్రజా ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు, విద్యార్థి సంఘాలు.. ఈ సర్వీసు పట్ల ఆసక్తిగా ఉన్నారు. ఈ నేపథ్యంలో స్థానికుల అభ్యర్థన, ఆలోచన మేరకు కేంద్రం సానుకూలంగా స్పందించడంతో నూతన విమాన సర్వీసు ఏర్పాటుకు రామ్మోహన్ నాయుడు మరింత చొరవ తీసుకున్నారు. ఇది కేవలం విజయవాడకే కాకుండా, తూర్పు ఆంధ్ర ప్రజలకు కూడా వరంగా మారనుంది.

సింగపూర్ వంటి అంతర్జాతీయ నగరానికి ప్రత్యక్ష కనెక్షన్ లభించడంతో విజయవాడ – గుంటూరు ప్రాంతాల విద్యార్థులకు, పరిశ్రమలకు, పారిశ్రామికవేత్తలకు, పర్యాటకులకు నూతన అవకాశాలు ఏర్పడతాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సన్ రైజ్ స్టేట్ ఆంధ్రప్రదేశ్ లో అంతర్జాతీయ నగరం అమరావతి రూపుదిద్దుకుంటున్న నేపథ్యంలో ఈ ఇంటర్నేషనల్ కనెక్టివిటీ మరింత లాభిస్తుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగావకాశాల కోసం, ఉన్నత విద్య కోసం అంతర్జాతీయంగా ప్రయాణించే యువతకి ఇది గొప్ప వారధిగా మారనుంది. నూతన విమాన సర్వీస్ అందుబాటులోకి తెచ్చినందుకు స్థానికులు కేంద్ర ప్రభుత్వానికి, ముఖ్యంగా కింజరాపు రామ్మోహన్ నాయుడుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. విజయవాడ నుండి మల్టిపుల్ టైమింగ్స్‌తో ప్రయోజనం పొందేలా ఇండిగో సంస్థ ప్రత్యేక చర్యలు తీసుకుంది. ప్రజా విజ్ఞప్తులను దృష్టిలో ఉంచుకుని ఫ్లైట్ టైమింగ్స్‌ను రూపొందించడంపై అభినందనలు వ్యక్తమవుతున్నాయి. అంతర్జాతీయ స్థాయిలో విజయవాడ అభివృద్ధి సాధించేందుకు ఈ విమాన సర్వీసు దోహదపడుతుందని, రాబోయే రోజుల్లో మరిన్ని అంతర్జాతీయ రూట్లు తెరవాలని స్థానికులు కోరుతున్నారు.

# విజయవాడను మోడల్ అభివృద్ధి నియోజకవర్గంగా తీర్చిదిద్దే దిశగా మరో కీలక అడుగు

(మొదటిపేజీ తరువాయి)

కేశినేని ఫౌండేషన్ మధ్య శనివారం హైదరాబాదులో జరిగిన ఒక కార్యక్రమంలో ఈ మేరకు అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందంపై ఎన్ఐఆర్డిపిఆర్ తరపున సీనియర్ కన్సల్టెంట్ డా. మొహమ్మద్ ఖాన్, కేశినేని ఫౌండేషన్ తరపున విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) సంతకాలు చేశారు.

**దేశానికి ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్‌గా విజయవాడ అభివృద్ధి**

ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ విజయవాడ పార్లమెంటు నియోజకవర్గాన్ని సమగ్ర అభివృద్ధి మోడల్‌గా మార్చి, దేశానికి ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్‌గా నిలబెట్టడమే మా లక్ష్యం. ఇందుకోసం గ్రామీణాభివృద్ధి, ఉపాధి సృష్టి, మహిళా సాధికారత, నైపుణ్యాభివృద్ధి, సుస్థిర వ్యవసాయం వంటి అంశాల్లో సమగ్ర ప్రణాళికలు రూపొందిస్తున్నాం," అని పేర్కొన్నారు. విజయవాడలో ప్రతి గ్రామం, ప్రతి వాడ అభివృద్ధి చెందేలా ఎన్ఐఆర్డిపిఆర్ సాంకేతిక సహకారంతో కేశినేని ఫౌండేషన్ పలు కార్యక్రమాలను చేపడుతుందని వివరించారు.

**మొదటి విడతలో మూడు మండలాలు**

ప్రాజెక్టు మొదటి దశలో ఏ.కొండూరు, పెనుగంచిప్రోలు, ఇబ్రహీంపట్నం మండలాలను ఎంపిక చేశారు. ఈ ప్రాంతాల్లో సామాజిక, ఆర్థిక, పర్యావరణ అభివృద్ధి లక్ష్యంగా పలు ప్రాజెక్టులు అమలు కానున్నాయి. కామన్ ఫెసిలిటీ సెంటర్లు ఏర్పాటు చేయడం, ఆర్గానిక్ వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, హ్యాండ్‌మేడ్ పేపర్ ప్రొడక్షన్, సీడ్ బ్యాంకులు, నేచురల్ ఫార్మింగ్ ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు వంటి కార్యక్రమాలను అమలు చేయనున్నారు. అభివృద్ధి ప్రణాళికలో స్థానిక పంచాయతీలు, మండల అధికారులు, యువజన సంఘాలు, మహిళా స్వయం సహాయక సంఘాలు భాగస్వామ్యం అవుతాయని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు.



**లోకల్ అడ్మినిస్ట్రేషన్‌తో వర్క్‌షాప్**

ఎన్ఐఆర్డిపిఆర్ తరపున అక్టోబరు 22న స్థానిక పరిపాలన అధికారులతో కలిసి ఒక ఫీజిబిలిటీ, వైయబిలిటీ వర్క్‌షాప్ నిర్వహించనున్నారు. ఇందులో ప్రాజెక్టు అమలు విధానం, ఫీల్డ్ లెవెల్ టీమ్‌ల ఏర్పాటుపై చర్చించనున్నారు. ఈ వర్క్‌షాప్ ద్వారా ప్రతి మండలానికి ప్రత్యేక అభివృద్ధి పథకాలు సిద్ధం చేయాలని నిర్ణయించారు.

**సమన్వయ కమిటీ ఏర్పాటు**

ఎంఓయు నిబంధనల ప్రకారం ఎన్ఐఆర్డిపిఆర్ తరపున డా. మొహమ్మద్ ఖాన్ సమన్వయకర్తగా వ్యవహరిస్తారు. కేశినేని ఫౌండేషన్ తరపున కూడా ప్రతినిధిని నియమించనున్నారు. ప్రాజెక్టు అమలు పర్యవేక్షణ, డేటా సేకరణ, ప్రగతి అంచనా తదితర పనులను ఈ కమిటీ పర్యవేక్షిస్తుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఐఆర్డిపిఆర్ డైరెక్టర్ జనరల్ డా. జి. నరేంద్ర కుమార్ మాట్లాడుతూ విజయవాడ ఉత్సవాన్ని విజయవంతంగా నిర్వహించి గిన్నిస్ బుక్ రికార్డు సాధించిన ఎంపీ కేశినేని శివనాథ్ ను అభినందిస్తున్నాం. ఆయన ఆధ్వర్యంలో విజయవాడ నియోజకవర్గం అభివృద్ధి ప్రణాళిక దేశానికి ఒక ఆదర్శంగా నిలుస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎన్ఐఆర్డిపిఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్. రవీంద్ర గవలి, డాక్టర్. కేశవ రావు, డాక్టర్. ఆర్.రమేష్, డాక్టర్. సంధ్యా గోపకుమారన్, డాక్టర్. నిత్య, మురళీ కృష్ణ, కేసి బెహారా, కేశినేని ఫౌండేషన్ డైరెక్టర్ కేశినేని వెంకట్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# సేంద్రీయ వ్యవసాయం చేయాలి

**కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్ :** జిల్లాలోని రైతులు సేంద్రీయ వ్యవసాయం చేయాలని నూతన వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని, ఆయిల్ ఫామ్, కొరమేను సాగు చేసి అధిక ఆదాయం పొందాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ రైతులకు పిలుపునిచ్చారు. శనివారం ఉదయం భారత ప్రధానమంత్రి న్యూఢిల్లీలో పీఎం కృషి యోజన కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించగా, వర్చువల్ గా కృష్ణాజిల్లాలోని మండల కేంద్రమైన ఘంటసాలలోని కృషి విజ్ఞాన కేంద్రం నుండి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లా పంట కాలువలతో ససస్ శ్యామలంగా ఉంటూ వరి, మినుము పంటల సాగులో ముందంజలో ఉందన్నారు. రాయలసీమ తదితర జిల్లాలతో పోలిస్తే మన జిల్లాలో వరి పండించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు.పరిస్థితులు రాను రాను మారుతున్నాయని గతంలో పంటల సాగుకు పెట్టుబడి తక్కువ ఉండేదని,ఇప్పుడు పురుగుమందులు,కూలి ఖర్చులు పెరగడంతో పెట్టుబడి ఖర్చులు కూడా పెరగడంతో ఎంత వ్యవసాయం చేసిన సంవత్సరానికి ఖర్చులన్నీ పోగా చివరకు 22 వేల రూపాయలు మాత్రమే రైతుకు మిగిలేదన్నారు.మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రైతులు మారాల్సిన అవసరం ఉందన్నారు. కొత్త వ్యవసాయ విధానాల వైపు దృష్టి సారించి ఆదాయం పెంచుకోవాలన్నారు. అనంతపురం వంటి కరువు ప్రాంతాల్లో రైతులు ఉద్యాన పంటలు వైపుకు మారి అధిక ఆదాయం పొందుతున్నారన్నారు. జిల్లాలో ఒకప్పుడు పైభాగాన ఉన్న భూముల్లో కెసి చెరుకు ఫ్యాక్టరీ ఉన్నప్పుడు అందరూ రైతులు చెరుకు వేశారన్నారు. ఇప్పుడు ఆయిల్ ఫామ్ పెంపకం వైపు దృష్టి సారించారన్నారు.

ప్రభుత్వం కూడా పామ్ ఆయిల్ చెట్ల పెంపకం కోసం పలు పథకాల ద్వారా రాయితీలు అందిస్తోందన్నారు. ఆయిల్ విత్తనాలను కొనుక్కునేందుకు పతంజలి కంపెనీ ఉందన్నారు. పండించిన ప్రతి ఆయిల్ గింజను కొనేందుకు చట్టం ఉందన్నారు.మొదటి 4 సంవత్సరాలు ఆయిల్ పామ్ సాగులో రాబడి ఉండదని, ఆ తర్వాత సంవత్సరానికి ప్రతి 15 రోజులకు ఒకసారి ఆదాయం పొందవచ్చన్నారు. అలాంటి పంటలు వేసుకుంటే రైతులు బాగా ఎదుగుతారన్నారు. అలాగే ఘంటసాల మండలంలోని చిట్టూర్పు గ్రామం, మొవ్వ మండలం చిన్న ముత్తేవి గ్రామంలో ఉదయ్ ఆక్వాతో ఒప్పందం కుదుర్చుకొని కొందరు రైతులు 10 సెంట్ల భూమిలో కొరమేను సాగు చేస్తున్నారన్నారు. ఇందుకోసం 5 సెంట్ల భూమిలో ట్యాంకు ఏర్పాటు చేసుకొని 1000 కొరమీను చేప పిల్లలను మొదటి 4 నెలలు అక్కడ పెంచి తారని, తదుపరి కుంటలోకి మార్చుకుని మరో 4 నెలలు ఉంచుతారన్నారు. అందులో 850 పిల్లలు బ్రతుకుతాయన్నారు. కొరమేను 300 రూపాయల నుండి 350 రూపాయల వరకు అమ్మకం ధర లభిస్తుందన్నారు. పీఎంఈజీపి పథకం కింద 35 శాతం రాయితీ ఉంటుందని, ప్రభుత్వమే దరఖాస్తులు స్వీకరించి రుణాలు కూడా మంజూరు చేయిస్తుందన్నారు. రైతులు ఆ దిశగా మొగ్గు చూపాలన్నారు. రాను రాను యూరియా వాడకం పెరుగుతోందని, దాంతో భూసారం తగ్గిపోతుందన్నారు. రైతులు యూరియాతో పాటు కలుపు మందుల వాడకం తగ్గించి, సేంద్రియ వ్యవసాయం వైపు దృష్టి సారించాలన్నారు. ఇటీవల వచ్చిన తుఫానులకు సాధారణంగా సాగుచేసిన పంటలు నీట మునిగి నష్టపోయారని, అదే సేంద్రియ వ్యవసాయంతో సాగుచేసిన పంటలు వరద నీరు తగ్గాక బ్రతికాయన్నారు. భవిష్యత్తులో ప్రజలు సేంద్రియ వ్యవసాయంతో పండించిన పంటలను కొనుగోలు చేయుటకు ఆసక్తి చూపుతారన్నారు. వరి పంట వేసే ముందు పి ఎం జి ఎస్ పథకంలో భాగంగా 32 రకాల విత్తనపు బంతులు పొలాల్లో వేసి పండించాలని తద్వారా ఆ భూమిలో పోషకాలు, భూసారం పెరుగుతాయన్నారు. ఆ ప్రకారం చేయడం వలన పెట్టుబడి ఖర్చులు 30 శాతం తగ్గడంతో పాటు రైతు ఆదాయము పెరుగుతుందన్నారు. వ్యవసాయ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భారత దేశ భవిష్యత్తు వ్యవసాయ విద్యార్థులపై ఉందన్నారు రైతులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకొని అందుకు అనుగుణంగా ప్రయోగాత్మకంగా పంటల ఉత్పత్తికి కృషి చేయాలని, రైతుల్లో విశ్వాసం పెంపొందించాలని సూచించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ కృషి విజ్ఞాన కేంద్రంలోని పంటల ఉత్పత్తి, మొక్కల రక్షణ, ఉద్యాన పంటల పెంపకం పై ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను తిలకించారు.తదుపరి కృషి విజ్ఞాన కేంద్రం ప్రాంగణంలో ఒక ఎకరా భూమిలో సేంద్రీయ పద్ధతులలో పండిస్తున్న ఎం టి యు 1318 వరి పంటను జిల్లా కలెక్టర్ పరిశీలించి కేంద్రం సమన్వయకర్త డి సుధారాణి ని వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డి.సుధారాణి, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. పద్మావతి, జిల్లా పశుసంవర్ధక అధికారి చిన్న నరసింహులు, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ, సర్పంచ్ వెంకటేశ్వరమ్మ, వ్యవసాయ శాఖ డిడి మనోహర్,ఏడి మణిధర, ఎంపీడీవో సుబ్బారావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చౌదరి బాబు, పలువురు రైతులు, వ్యవసాయ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫ్రెష్ బస్ బెంగళూరు - చెన్నై మార్గానికి విస్తరణ..

## బస్సు ప్రయాణంలో భారతదేశపు తొలి మనీ-బ్యాక్ గ్యారంటీ "ది ఫ్రెష్ ప్రామిస్" ప్రారంభం

గుంటూరు, అక్టోబర్ 11, మేజర్ న్యూస్ : భారతదేశంలో అగ్రగామి ఆల్-ఎలక్ట్రిక్ ఇంటర్‌సిటీ బస్ బ్రాండ్ అయిన ఫ్రెష్ బస్ ఇవాళ, బెంగళూరు%-%చెన్నై కారిడార్‌లోకి తమ సేవలను విస్తరిస్తున్నట్లు ప్రకటించింది. ఈ మార్గంలో స్లీపర్, సీటర్ బస్సులను ప్రారంభించింది. ఒక నగరం నుంచి మరొక నగర ప్రయాణాన్ని విద్యుదీకరించే తమ లక్ష్యంలో ఇది మరో ముఖ్య ఘట్టమని సంస్థ తెలిపింది. ఈ నెట్‌వర్క్ విస్తరణతో పాటు, సంస్థ "ది ఫ్రెష్ ప్రామిస్" అనే కార్యక్రమాన్ని ఆవిష్కరించింది. ఈ సరికొత్త హామీ, ప్రయాణికులే ముందు అనే ఫ్రెష్ బస్ విధానాన్ని తిరిగి ధృవీకరిస్తుంది. దీని ద్వారా, ప్రయాణికులకు ప్రయాణం ఆలస్యం లేదా ప్రయాణం రద్దు వంటి ఊహించని సేవలకు అంతరాయం కలిగినప్పుడు, వారు ఎటువంటి మాన్యువల్ అనుసరణలు లేదా మద్దతు అభ్యర్థనలు లేకుండానే, ముందస్తు పరిహారం పొందేలా నిర్ధారిస్తుంది. "ది ఫ్రెష్ ప్రామిస్" అనేది పరిశ్రమలోనే మొట్టమొదటి వినూత్న కార్యక్రమం. దీని ద్వారా, తిరిగి చెల్లింపులు లేదా తదుపరి చర్యల కోసం కస్టమర్లు సపోర్ట్ స్పెషలిస్ట్‌ను సంప్రదించాల్సిన అవసరం పూర్తిగా తొలగిపోతుంది. ఇది సురక్షితమైన, పూర్తిగా ఆటోమేటెడ్ చెల్లింపు వ్యవస్థపై నిర్మితమైంది. ఈ కార్యక్రమం వలన, ప్రభావితమైన ప్రయాణికులకు వెంటనే సమాచారం అందుతుంది. వారికి చెల్లించాల్సిన పరిహారం 24 గంటలలోపు వారి ఖాతాలో నేరుగా జమ అవుతుంది. ఈ రెండు నూతన ప్రారంభోత్సవాల సందర్భంగా (బెంగళూరు – చెన్నై విస్తరణ, 'ది ఫ్రెష్ ప్రామిస్') ఫ్రెష్ బస్ ఫౌండర్, సీఈఓ సుధాకర్ చిర్రా మాట్లాడుతూ – "మా సేవలను బెంగళూరు– చెన్నై మార్గానికి విస్తరించడం, 'ది ఫ్రెష్ ప్రామిస్'ను ప్రవేశపెట్టడం ద్వారా, భారతదేశంలో ఇంటర్‌సిటీ ప్రయాణీకులు ఆశించే ప్రమాణాలకు మేము ఒక కొత్త మైలురాయిని నిర్దేశిస్తున్నాము. 'ది ఫ్రెష్ ప్రామిస్' అనేది కేవలం డబ్బు తిరిగి ఇవ్వడం మాత్రమే కాదుబీ ఇది




జవాబుదారీతనం, ఆటోమేషన్. అన్నిటికన్నా ముఖ్యంగా, మా కస్టమర్ల సమయానికి గౌరవం ఇవ్వడం. మేము వృద్ధి చెందుతున్న కొద్దీ, ప్రతి ఫ్రెష్ బస్ ప్రయాణం విశ్వసనీయత, సౌకర్యం, నమ్మకానికి నిదర్శనంగా నిలవాలని కోరుకుంటున్నాము," అని పేర్కొన్నారు. "ది ఫ్రెష్ ప్రామిస్" ప్రధానంగా "మీ సమయం విలువైనది, మేము దానికి కట్టుబడి ఉంటాము" అనే ఫ్రెష్ బస్ నిబద్ధతను తెలియజేస్తుంది. ఈ హామీ ప్రకారం, ప్రయాణికులకు 90 నిమిషాల కంటే ఎక్కువ ఆలస్యం అయినట్లయితే, వారికి రూ. 1,000 పరిహారం లభిస్తుంది. అలాగే, బస్సు బయలుదేరడానికి మూడు గంటలలోపు సర్వీస్ రద్దు అయితే, వారికి పూర్తి టికెట్ వాపసుతో పాటు రూ. 500 అదనపు పరిహారం అందుతుంది. ఒకవేళ ప్రయాణం మధ్యలో ఆగిపోయినా (పూర్తి కాకపోయినా), టికెట్ వాపసుతో పాటు అదనంగా రూ. 1,000 పరిహారం నేరుగా వారి ఖాతాలో జమ అవుతుంది. బస్సు ఎక్కే, దిగే పాయింట్ల వద్ద రియల్-టైమ్ జీపీఎస్ ట్రాకింగ్ ఉండటం వలన, పరిహార లెక్కలన్నీ నిష్పక్షపాతంగా, పారదర్శకంగా ఉంటాయి. ప్రయాణానికి సంబంధించిన అన్ని రియల్-టైమ్ వివరాలను ప్రయాణికులు తమ "మై జర్నీ వ్యూ" అనే ఒకే ప్లాట్‌ఫామ్‌లో సులభంగా చూసుకోవచ్చు.

# గ్రామాలలో విచ్చలవిడిగా కొనసాగుతున్న బెల్ట్ షాపులను నియంత్రించాలి

## అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) గన్నవరం మండల 16వ మహాసభ డిమాండ్

గన్నవరం, అక్టోబర్ 11, మేజర్ న్యూస్ : అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం మండల మహాసభ శనివారం కామ్రేడ్ చింతపల్లి పాపారావు భవనంలో సంఘ అధ్యక్షురాలు కైలే స్వరూప అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఉపాధ్యక్షురాలు ముళ్ళపూడి కీర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలు, చిన్న పిల్లల పై మానభంగాలు పెరిగాయని దీనిని అరికట్టడం లో కూటమి ప్రభుత్వం విఫలమైంది అని విమర్శించారు. అధికారంలోకి రావడానికి సూపర్ సిక్స్ ద్వారా రాష్ట్రంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడబిడ్డకి నెలకు రూ1500/- లు ఇస్తామన్న హామీ నేటికీ అమలు చేయలేదని, తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో బెల్ట్ షాపుల ద్వారా మద్య విక్రయం విచ్చలవిడిగా జరుగుతుందని దానిని అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు కళ్ళం వెంకటేశ్వరరావు, సూరగాని సాంబశివరావు, కళ్ళం రాంబాబు పాల్గొని మాట్లాడి సంఘీభావం తెలియజేశారు. అనంతరం అధ్యక్ష, కార్యదర్శులుగా సిహెచ్ వి లక్ష్మి, కైలే స్వరూప మరో ఏడుగురితో



నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. తొలుత మహాసభ ప్రారంభ సూచకంగా సంఘ పతాకాన్ని నాయకులు మల్లేశ్వరి ఎగరేశారు. ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ మల్లంపల్లి జయమ్మ, బుద్దవరం సర్పంచ్ బడుగు బాలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ మండలి విగ్రహానికి న్యాయవాదుల ఘన నివాళి

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, దివిసీమ గాంధీ స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు అవనిగడ్డలో ఘనంగా జరుగుతున్నాయి. శనివారం వంతెన సెంటర్ లోని కృష్ణారావు విగ్రహానికి అవనిగడ్డ న్యాయవాదులు మత్తి వెంకటేశ్వరరావు, రాయపూడి వేణుగోపాల్, బొప్పన వెంకట సుబ్రహ్మణ్యేశ్వరరావు, కొడాలి మురళీ, వడ్డీ రవీంద్ర, మాదివాడ వెంకట కృష్ణారావు, రామిశెట్టి వేణుగోపాలరావు, ఇమ్మిడిశెట్టి సుబ్బారావు, కర్రా సుధాకర్, తుటారం ప్రసాద్, న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు, యువ న్యాయవాదులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అవనిగడ్డలో న్యాయస్థానాల ఏర్పాటులో మండలి వెంకట కృష్ణారావు కృషిని స్మరించుకున్నారు. మండలి వెంకట కృష్ణారావు శతజయంతి కమిటీ, గాంధీ క్షేత్రం, మండలి అభిమానుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని న్యాయవాదులు వీ.రవీంద్ర, తలశిల శివరామకృష్ణ, బొప్పన సుబ్రహ్మణ్యం, టి.దత్త కుమార్, నాళం కేశవకుమార్, కొల్లూరి రామాంజనేయులు, కూరేటి శ్రీ వెంకటేశ్వరరావు, పోతుల వెంకట శివ శ్రీనివాస్, పులిగడ్డ నాగేంద్రుడు, తిమ్మన సుబ్బారావు, జి.గౌరీ శంకర్, వి.నాగమల్లేశ్వరరావు, వి.భాను ఫణీంద్ర, బాసు నాంచారయ్య నాయుడు, ఎంవివి నాగార్జున రావు, శ్రీపతి బాలసుబ్రమణ్యం, జే.సుబ్బారావు, కే.మోహన్, కేవీజీకే ప్రసాద్, దామెర్ల శివ నాగరాజు, మహిళా న్యాయవాదులు పరిశ సరస్వతి, ఆరే దైవకృప, లక్ష్మీ సౌజన్య, విద్యశ్రీ, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, గాంధీ క్షేత్రం కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, టీడీపీ టౌన్ అధ్యక్షులు అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, పీఏసీఎస్ చైర్మన్



యర్రంశెట్టి సుబ్బారావు, టీసీ అధ్యక్షులు రేపల్లె రవీంద్ర, మాజీ ఎంపీపీలు బండే కనకదుర్గ, మోర్ల జయలక్ష్మి, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, ఆకుల సీతారావమ్మ, దివిసీమ లలిత కళా సమితి ప్రధాన కార్యదర్శి కూనపరెడ్డి చంద్రశేఖర్, కూటమి నాయకులు ఘంటసాల రాజమోహనరావు (కన్నయ్య), డేగల రాఘవ, బాలు శ్రీనివాస్, అన్నపరెడ్డి రామదాసు, మొగల్ మురాద్, కొండవీటి పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.




## కోటక్ బిజ్‌ల్యాబ్స్ సీజన్-2 ప్రారంభం

**విజయవాడ మేజర్ న్యూస్ :** కోటక్ బిజ్ ల్యాబ్స్ యాక్సిలరేటర్ ప్రోగ్రామ్ సీజన్-2 ప్రారంభిస్తున్నట్లు కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ ప్రకటించింది. ఇది లోతైన మార్గదర్శకత్వం, మార్కెట్ యాక్సెస్, ఉత్ప్రేరక నిధులతో ప్రారంభ ఆదాయ దశ స్టార్టప్‌లకు మద్దతు ఇవ్వడానికి రూపొందించబడిన తన ప్రధాన సీఎస్ఆర్ చొరవ సాహసోపేత విస్తరణ. నవంబర్ వరకు జరిగే ఈ సీజన్-2 భారతదేశం అంతటా 75 పైగా స్టార్టప్‌లకు మద్దతు ఇస్తుంది. ఇది ప్రధానంగా డీప్-టెక్, సస్టైనబిలిటీ, క్లీన్ ఎనర్జీ, ఫిన్‌టెక్, డిజిటల్ టెక్నాలజీ, ఎడ్‌టెక్, అగ్రి టెక్, హెల్త్‌టెక్‌పై దృష్టి సారిస్తుంది. ఈ కార్యక్రమం ఉత్తర, దక్షిణ, పశ్చిమ, మధ్య భారతదేశంలో తన దేశవ్యాప్త ఉనికిని విస్తరిస్తుంది. ఇప్పటికే భాగస్వాములుగా ఉన్న ఐఐఎంఏ వెంచర్స్, ఎన్ఎస్ఆర్సీఈఎల్-ఐఐఎం బెంగళూరు, టీ-హబ్ లతో పాటుగా ఐఐటీ దిల్లీకి చెందిన ఫౌండేషన్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ ను కొత్త ఇంక్యుబే షన్ భాగస్వామిగా స్వాగతించింది. కాగా, సీజన్-2 కోసం డీపీఐఐటీ-రిజిస్టర్డ్ స్టార్టప్‌లకు దరఖాస్తులు అందుబాటులో ఉన్నాయి.

## 17 నా లంకమ్మ గుడిలో పూజ ద్రవ్యాలను అమ్ముకోనేదుకు బహిరంగ వేలం

**అవనిగడ్డ, మేజర్ న్యూస్:** ఈనెల 17వ తేదీ శుక్రవారం ఉదయం 11 గంటలకు లంకమ్మ అమ్మవారి ఆలయంలోని హుండీ లెక్కింపు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల సమక్షంలో జరుగుతుందని ఆలయ కార్య నిర్వహణ అధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు (వాసు)శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు అమ్మ వారి ఆలయ ఆవరణలో కొబ్బరికాయలు, పూజా ద్రవ్యాలు అమ్ముకునేందుకు లైసెన్స్ హక్కునకు బహిరంగ వేలం పాట జరుగుతుందని ఈ పాటలో పాల్గొనేవారు 25 వేల రూపాయలు నగదు ధరావత్తుగా చెల్లించి పాటలో పాల్గొనాలి అన్నారు 20.10.25 తేదీ నుండి 19.10.2026 తేదీ వరకు సంవత్సరం పాటు కాలపరిమితికి వేలం జరుగుతుందన్నారు. బహిరంగ వేలంలో ఆసక్తి కల వారు పాల్గొని పాటను కైవసం చేసుకోవాలన్నారు అదేవిధంగా, 18వ తేదీ శనివారం ఉదయం 11 గంటలకు అమ్మవారికి భక్తులు మొక్కుబడిగా సమర్పించిన చిన్న సైజు ఇత్తడి ఘటం బిందెలు, చీరలను బహిరంగ వేలం ద్వారా విక్రయిస్తారు అన్నారు ఆసక్తి కలవారు మరిన్ని వివరాలకు దేవస్థానం కార్యాలయం పనిచేయ సమయంలో అడిగి తెలుసుకోవాలన్నారు.

## కనపర్తి కవ్వింపులకు వైసీపీ బెదిరేది లేదు

### వైసీపీ అభిమాని గౌతమ్



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** వైసీపీ నాయకులు పోలీస్ స్టేషన్కు వెళ్లి దౌర్జన్యంగా ప్రవర్తించారనే ఆరోపణలు చేస్తూ తమ సొంత డబ్బా కొట్టుకుంటూ ఏబీఎన్ న్యూస్ ఛానల్ జరిపిన చర్చా కార్యక్రమంలో పాల్గొన్న తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కనపర్తి శ్రీనివాసరావు ఇప్పటికైనా చంద్రబాబు నాయుడు తనను గుర్తించి ఏదో ఒక నామినేటెడ్ పదవి ఇవ్వకపోతాడా అనే ఆశతో పార్టీ దృష్టిలో పడాలనే తాపత్రయంతో వైసీపీ నాయకుల డిఎన్ఏ లోనే నేరాలు, అవినీతి, అరాచకాలు ఉన్నాయంటూ మహానేత స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి పై సైతం నోరు పారేసుకుంటూ చేసిన అర్థరహితమైన విమర్శలు, అసభ్యకరమైన భాష వాడకాన్ని వైసీపీ యువనేత గౌతమ్ శనివారం ఓ ప్రకటనలో తీవ్రంగా ఖండించారు.

పోలీస్ అధికారుల సమక్షంలోనే కనపర్తి వాడిన బూతుల పంచాంగాన్ని అవనిగడ్డ నియోజకవర్గం మొత్తం చూసిందని బూతుల పంచాంగానికి బ్రాండ్ అంబాసిడర్ గా ఉన్న కనపర్తి కి వైసిపి నాయకుల నైతికత పై మాట్లాడే అర్హత లేదని ప్రజా నాయకుడు జగన్మోహన్ రెడ్డి పర్యటనలకు వస్తున్న జన ప్రభంజనాన్ని చూసి తట్టుకోలేక తెలుగుదేశం పార్టీ నాయకులు జరిపిస్తున్న ఇలాంటి చౌకబారు చర్చలను ఎవరూ పట్టించుకోవాల్సిన అవసరం లేదని గౌతమ్ తెలిపారు. మాట్లాడితే ప్రత్యర్థుల పై గంజాయి బ్యాచ్ అంటూ లేనిపోని ఆరోపణలు చేస్తూ కనపర్తి కవ్వింపు చర్యలకు పాల్పడితే, మీలా కార్పొరేట్ సంస్థలను కాక కేవలం ప్రజలనే నమ్ముకున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మీ కవ్వింపు చర్యలకు ఎప్పటికీ బెదిరేది లేదని, ప్రజా సమస్యలపై పోరాటంలో రెట్టించిన ఉత్సాహంతో నిరంతరం ముందుకు వెళుతూనే ఉంటుందని గౌతమ్ తెలిపారు.

## మచిలీపట్నం అర్బన్ బ్యాంక్ ఉపాధ్యక్షునిగా వంపుగడవల



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం అర్బన్ బ్యాంకు నూతన పాలకవర్గాన్ని నియమిస్తూ ప్రభుత్వం జీవోఆర్టీ నెంబర్ 867ను జారీ చేసింది. అర్బన్ బ్యాంకు నూతన అధ్యక్షుడిగా ఐ.దిలీప్ కుమార్, ఉపాధ్యక్షునిగా వంపుగడవల చౌదరి, బ్యాంకు పాలకవర్గ సభ్యులుగా వేము కోటేశ్వరరావు,గుణ్ణం నాగ రాజన్,గెల్లి అరుణకుమారి, నూకల రమాదేవి, పోతబత్తుల పాండురంగారావు, బొర్రా శ్రీనివాస్, సూరిశెట్టి హరికృష్ణ నియమితులయ్యారు. అర్బన్ బ్యాంకు,ఉపాధ్యక్షునిగా నియమితులైన వంపుగడవల చౌదరి మాట్లాడుతూ మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలశౌరి, బండి రామకృష్ణ, తనపై నమ్మకంతో,అర్బన్ బ్యాంక్ ఉపాధ్యక్షునిగా నియమించడం పట్ల వారికి, కృతజ్ఞతలు తెలిపారు. తాను, రైతుల సంక్షేమం కోసం, డిపాజిట్ల పెంపు కోసం, బ్యాంకు అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడతామన్నారు ఉపాధ్యక్షునిగా నియమితులైన వంపుగడవల చౌదరి గత ఆరు సంవత్సరములుగా జనసేన పార్టీలో చురుకైన నాయకునిగా గుర్తింపు పొంది, జిల్లా ఉపాధ్యక్షుడిగా పనిచేస్తున్నారు.

## రైతుల సంక్షేమానికి కూటమి కట్టుబడి ఉంది



**పామర్రు మేజర్ న్యూస్ :** రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. పామర్రు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జన్ను శోభన్ బాబు అధ్యక్షతన కార్యాలయంలో తొలి సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అతిథిగా పాల్గొన్న అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కుమార్ రాజా మాట్లాడుతూ 3,000 కోట్ల రూపాయలతో రైతుల సంక్షేమం కోసం స్థిరీకరణ నిధిని కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. రైతుల ప్రయోజనాల కోసం అవసరమైన డొంక రోడ్ల నిర్మాణానికి మార్కెటింగ్ శాఖ నిధులను కేటాయించేందుకు, మార్కెట్ యార్డులో శిథిలమైన గోదాములను తొలగించి నూతన గోదాముల నిర్మాణానికి ఈ సమావేశంలో తీర్మానాలు చేశారు. ఈ సమావేశంలో తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు స్వర్ణలత, మార్కెట్ కమిటీ కార్యదర్శి శివరామకృష్ణ, మండల వ్యవసాయ అధికారి శివనాగరాణి, తహసిల్దార్ జి.రవికాంత్, పలువురు రైస్ మిల్లుల యజమానులు పాల్గొన్నారు.

## దుర్గగుడి పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే




**పామర్రు మేజర్ న్యూస్ :** విజయవాడ శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి దేవాలయ ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారోత్సవ వేడుకలలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. రాష్ట్ర గృహ నిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తో కలసి ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుమార్ రాజా ధర్మకర్తల మండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ), ఇతర పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి గుడి ప్రాభవాన్ని మరింత పెంచేలా కృషి చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుమార్ రాజా నూతన పాలకవర్గానికి సూచించారు.

## అక్రమ బాణసంచా సామాగ్రి స్వాధీనం



**మొవ్వ మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ వి విద్యాసాగర్ రాయుడు గుడివాడ ఎస్ డి పి ఓ వి. ధీరజ్ వినీల్ పామర్రు సీఐ వి ప్రభాకర్, కూచిపూడి ఎస్ ఐ. కే ఎన్ విశ్వనాథ్ ఆధ్వర్యంలో పెదపూడి పెదసనగల్లు రోడ్డులో డోర్ నెంబర్ 1/95 గల గోదాములో అక్రమంగా బాణసంచా సామాగ్రిని నిల్వ ఉంచినట్లు సమాచారం రావడంతో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 40వేల విలువ గల బాణాసంచా సామాగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు కూచిపూడి ఎస్ ఐ కే ఎన్ విశ్వనాథ్ తెలిపారు. అక్రమంగా నిల్వ ఉంచిన బాణాసంచా సామాగ్రి గొట్టిపాటి సాయిదని అనుమానం ఉందని దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# సీఎం.ఆర్.ఎఫ్ సాయం వేలమంది ప్రాణాలు కాపాడింది




**అత్యవసర వైద్యచికిత్సలు అవసరమైన వారికి ప్రభుత్వసాయం ఎంతో ఉపయోగపడుతోంది :**

**ఆపత్కాలంలో మనకు అండగా నిలిచే ముఖ్యమంత్రి ఉండటం ప్రజలకు వరం**

**మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, కృష్ణా జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ**

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** అత్యవసర వైద్య చికిత్సలు అవసరమైన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి సాయం ఎంతగానో ఉపయోగపడుతోందని, ఇప్పటికే వేలమంది ప్రాణాలు కాపాడిందని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, కృష్ణా జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ తెలిపారు. మచిలీపట్నం రూరల్ మండలం కానూరు గ్రామం ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎం.ఆర్.ఎఫ్ చెక్కుని ఆయన లబ్ధిదారుడైన బొడ్డు వాకలయ్య కు రూ.23,600 రూపాయిలు విలువైన చెక్కుల్ని స్వయంగా అందచేసిన గోపు సత్యనారాయణ లబ్ధిదారులతో మాట్లాడి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. అనారోగ్య సమస్యలు,తీవ్రమైన జబ్బులు.ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్న లక్షలాది పేద, మధ్యతరగతి కుటుంబాల్లో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం.ఆర్. ఎఫ్) సాయం కొత్త వెలుగులు నింపుతోందని ఆయన చెప్పారు. ఆర్థిక స్తోమత లేని పేద కుటుంబాల్లోని వారికి కార్పొరేట్ ఆసుపత్రుల్లో కూడా ఖరీదైన వైద్యసేవలు అందిస్తున్న కూటమిప్రభుత్వంపై ప్రజలు చెక్కుచెదరని విశ్వాసంతో ఉండాలని గోపు సూచించారు. చంద్రబాబు ఆపత్కాలంలో సదా ప్రజలవెన్నంటి నిలుస్తున్నారని, అటువంటి నాయకుడు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండటం నిజంగా మనదరికి వరమనే వాస్తవాన్ని అందరూ గ్రహించాలన్నారు. కార్యక్రమంలో సెక్రెటరీ శ్రీహరి, పీత రాము,బొమ్మిడి ఏడుకొండలు,గోపు వెంకటరమణ,బోలిశెట్టి నాని, మోపిదేవి కృష్ణ,కొక్కిలిగడ్డ ప్రభుదాస్,ద్వాక్రా బుక్ కీపర్లు, ఆశ వర్కర్లు, తదితర పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించాలి

## ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు



**గన్నవరం, అక్టోబర్ 11, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సూచించారు. విజయవాడ రూరల్ మండలం పాతపాడు ఎంపీపీ పాఠశాలలో ఉపాధ్యాయులు సక్రమంగా పాఠాలు బోధించడం లేదంటూ వచ్చిన ఆరోపణలపై స్పందించిన యార్లగడ్డ తక్షణమే విచారణ జరిపి నివేదిక సమర్పించాలని విజయవాడ రూరల్ ఎంఈఓ ఏ. సూరిబాబును ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంఈఓ మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును, విద్యార్థుల హాజరును, పరిశీలించిన ఆయన విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాన్ని పరీక్షించి విచారణ నివేదికను ఎమ్మెల్యే వెంకట్రావు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల హాజరు పెంచేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠాలు బోధించాలని, ప్రతి ఒక్క విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధ తీసుకొని వారిని ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు. గన్నవరం నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి విద్యా ప్రమాణాలు మెరుగుపరచేందుకు చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ ఉన్నతాధికారులకు సూచించారు. తమ పిల్లల విద్యావున్నతి కోసం తల్లిదండ్రులు తగిన సమయం కేటాయించాలని యార్లగడ్డ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.




## ప్రోగ్రెసివ్ రికగ్నైస్‌డ్ టీచర్స్ యూనియన్ పిఆర్‌టియు సమావేశం

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మండలం జి కొండూరులో శనివారం ఉదయం 11 గంటలకు జి కొండూరులోనే కమ్యూనిటీ హాల్ లో పిఆర్టియు జి కొండూరు మండల శాఖ సమావేశము నెమలిపురి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించటమైనది. ఈ సమావేశమునకు జిల్లా ప్రధాన కార్యదర్శి సోలా రాఘవ రాజు హాజరైజి కొండూరు మండల కార్యవర్గ ఎన్నిక నిర్వహణను జరపటమైనదిఅధ్యక్షునిగా తిరిగి నెమలిపురి శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శిగా మెండు రాజ్యలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అధ్యక్షులుగా పాడిపంట్ల భాస్కరరావుసహాధ్యక్షులుగా ఎం. రవి,కార్యదర్శులుగా పిఎం స్వర్ణలత జి కిరణ్ కుమారి ఏ రమాదేవిమరియు జిల్లా కౌన్సిలర్లుగా కే శ్రీనివాసరావు బీవీ రాజమోహన్, ఎంపికైనారువీరికి సోలా రాఘవ రాజు నియామక పత్రాలు అందజేయడమైనదిఈ సమావేశమునకు హాజరైన రాఘవ రాజు మాట్లాడుతూ, ఉపాధ్యాయులను బోధినేతర పనుల నుండి తప్పించాలనివిద్యా శక్తి ప్రోగ్రామ్ విజువల్లి ఉపాధ్యాయులకు ఫేషియల్ అటెండెన్స్ నుండి పూర్తి మినహాయింపు ఇవ్వాలని2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పెన్షన్ అమలు చేయాలని ఎం టి ఎస్ ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలనికాంట్రాక్టు పై పనిచేసే ఐ ఈ డి ఉద్యోగులను రెగ్యులర్ చేసి వారికి ఇవ్వవలసిన డిమాండ్ చేశారు.

## జి.కొండూరు పిహెచ్‌సి ప్రాంగణం పై నిర్లక్ష్యం




**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జి.కొండూరు పీహెచ్ సి సెంటర్‌లో అధికారుల నిర్లక్ష్య ధోరణి కనిపిస్తుందని ప్రజల ఆరోగ్యం కాపాడవలసిన పీహెచ్సీ సెంటర్‌లో పారిశుద్ధ్యం పేరుకుపోయి ఉందని ప్రజల ప్రాణాలు కాపాడవలసిన గవర్నమెంట్ హాస్పిటల్ లో ప్రాణాలు హరించే విధంగా ఆ ప్రాంగణం తయారైందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వచ్ఛభారత్ మిషను ప్రవేశపెట్టి స్వచ్ఛభారత్ ను తయారు చేయాలన్న ఉద్దేశంతో ప్రధాని పిలుపుతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దాలన్న దృఢ సంకల్పంతో కలెక్టర్లు అధికారుల పిలుపుమేరకు వారంలో ఒక రోజు పారిశుద్ధ్య పనులను స్వయంగా పర్యవేక్షిస్తూ పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తుంటే జి కొండూరు పీహెచ్సీ సెంటర్‌లో పారిశుద్ధ్యం పేరుకుపోయిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రహరీ గోడ కూలిపోవడం విద్యుత్ వైర్లకు చెట్లు తీగల చుట్టుకోవడం హాస్పిటల్ కి వెళ్ళిన పేషెంట్లకు పెను ప్రమాదం పొంచి ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు హాస్పిటల్ సిబ్బంది మండల పరిషత్ అధికారులు లేదా గ్రామ పంచాయతీ అధికారులు దీనిపై స్పందించి గవర్నమెంట్ హాస్పిటల్ లో పారిశుద్ధ్య పనులు ప్రారంభించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# భారత దేశ భవిష్యత్తు వ్యవసాయ విద్యార్థులపై వుంది



## జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**ఘంటసాల, మేజర్ న్యూస్ :** రైతులందరూ సేంద్రీయ వ్యవసాయం చేయాలని నూతన వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని, ఆయిల్ ఫామ్, కొరమేను సాగు చేసి అధిక ఆదాయం పొందాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ రైతులకు పిలుపునిచ్చారు. భారత ప్రధానమంత్రి న్యూఢిల్లీలో పీఎం కృషి యోజన కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించగా, వర్చువల్ గా కృష్ణాజిల్లాలోని మండల కేంద్రమైన ఘంటసాలలోని కృషి విజ్ఞాన కేంద్రం నుండి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా పంట కాలువలతో సస్య శ్యామలంగా ఉంటూ వరి, మినుము పంటల సాగులో ముందంజలో ఉన్నారు. ఘంటసాల మండలంలోని చిట్టూర్పు గ్రామం, మొవ్వ మండలం చిన్న ముత్తేవి గ్రామంలో ఉదయ్ ఆక్వా తో ఒప్పందం కుదుర్చుకొని కొందరు రైతులు 10 సెంట్ల భూమిలో కోరమేను సాగు చేస్తున్నారన్నారు. 5 సెంట్ల భూమిలో ట్యాంకు ఏర్పాటు చేసుకొని 1000 కొరమీను చేప పిల్లలను మొదటి 4 నెలలు అక్కడ పెంచుతారని, తదుపరి కుంటలోకి మార్చుకుని మరో 4 నెలలు ఉంచుతారన్నారు. అందులో 850 పిల్లలు బ్రతుకుతాయన్నారు. కొరమేను 300 రూపాయల నుండి 350 రూపాయల వరకు అమ్మకం ధర లభిస్తుందన్నారు. పీఎంఈజీపి పథకం కింద 35 శాతం రాయితీ ఉంటుందని, ప్రభుత్వమే దరఖాస్తులు స్వీకరించి రుణాలు కూడా మంజూరు చేయిస్తుందన్నారు. రైతులు ఆ దిశగా మొగ్గు చూపాలన్నారు. రాను రాను యూరియా వాడకం పెరుగుతోందని, దాంతో భూసారం తగ్గిపోతుందన్నారు. రైతులు యూరియాతో పాటు కలుపు మందుల వాడకం తగ్గించి, సేంద్రియ వ్యవసాయం వైపు దృష్టి సారించాలన్నారు. వరి పంట వేసే ముందు పి ఎం జి ఎస్ పథకంలో భాగంగా 32 రకాల విత్తనపు బంతులు పొలాల్లో వేసి పండించాలని తద్వారా ఆ భూమిలో పోషకాలు, భూసారం పెరుగుతాయన్నారు. ఆ ప్రకారం చేయడం వలన పెట్టుబడి ఖర్చులు 30 శాతం తగ్గడంతో పాటు రైతు ఆదాయము పెరుగుతుందన్నారు.వ్యవసాయ విద్యార్థులను ఉద్దేశించి భారత దేశ భవిష్యత్తు వ్యవసాయ విద్యార్థులపై ఉందన్నారు రైతుల్లో విశ్వాసం పెంపొందించాలని సూచించారు. కృషి విజ్ఞాన కేంద్రం ప్రాంగణంలో ఒక ఎకరా భూమిలో సేంద్రియ పద్ధతులలో పండిస్తున్న ఎం టి యు 1318 వరి పంటను జిల్లా కలెక్టర్ పరిశీలించి కేంద్రం సమన్వయకర్త డి సుధారాణి ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డి.సుధారాణి, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. పద్మావతి, జిల్లా పశుసంవర్ధక అధికారి చిన్న నరసింహులు, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ, సర్పంచ్ వెంకటేశ్వరమ్మ, వ్యవసాయ శాఖ డిడి మనోహర్,ఏడి మణిదరు, ఎంపీడీవో సుబ్బారావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చౌదరి బాబు, పలువురు రైతులు, వ్యవసాయ విద్యార్థులు పాల్గొన్నారు.



## మాజీ ఎంపీపీ 'శౌంరి'ని పరామర్శించిన వైసీపీ నేతలు

**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** పమిడిముక్కల మాజీ ఎంపీపీ శౌంరి వెంకటేశ్వరరావు ఇటీవల గుండెకు సర్జరీ చేయించుకుని విశ్రాంతి తీసుకుంటుండగా ఆయనను పలువురు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు పరామర్శించారు. వెంకటేశ్వరరావు ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పార్టీ సీనియర్ నాయకుడైన వెంకటేశ్వరరావు త్వరగా కోలుకొని తిరిగి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని వారు ఆకాంక్షించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వాలంటరీ విభాగం జిల్లా అధ్యక్షులు పోలిమెట్ల వంశీకృష్ణ, ముస్లిం మైనార్టీ పామర్రు నియోజకవర్గ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శులు గొర్రిపూడి బుజ్జి, కోడిబోయిన కొటేశ్వరరావు, మండల ఉపాధ్యక్షులు బొల్లా సాంబశివరావు, మండల వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్, ఎంపీటీసీ సభ్యులు గురువిందపల్లి వంశీ, నాయకులు



పొత్తూరి రవి, బొల్లా రాంబాబు, మండల సోషల్ మీడియా కో – కన్వీనర్ మట్టా మహేష్, శ్రీకాంత్, శివరామకృష్ణ, నూకల శ్రీనివాసరావు తదితరులు వెంకటేశ్వరరావును పరామర్శించారు.

# వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు నిరసనగా కోటి సంతకాల సేకరణ పోస్టర్ ఆవిష్కరణ

పామర్రు మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కాలేజ్ ల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. పీపీపీ ద్వారా తన మనుషులకు లాభం చేకూర్చాలన్నదే చంద్రబాబు ఆలోచన అని ఆరోపించారు. పార్టీ అధ్యక్షులు, మాజీ సీఎం వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "కోటి సంతకాల ప్రజా ఉద్యమం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం" లో భాగంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పామర్రు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ శనివారం సాయంత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ నుండి 45 రోజులకు పైగా ఈ కార్యక్రమం కొనసాగుతుందని, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పై వైస్సార్సీపీ ప్రజా ఉద్యమం చేపట్టి గవర్నర్ దృష్టికి తీసుకెళ్తుందని అన్నారు. మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో 17 మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుట్టారని, అందులో ఐదు



మెడికల్ కాలేజీలు పూర్తి చేశారని, మరో మూడు తుదిదశకు చేరుకున్నాయని, ఈ మెడికల్ కాలేజీలను పూర్తి చేయడానికి చంద్రబాబుకు మనసు రావడం లేదని అన్నారు. జగన్ మోహన్ రెడ్డి అన్ని సదుపాయాలు సమకూర్చినా చంద్రబాబు అడుగు ముందుకు వేయడం లేదని, ప్రభుత్వం మెడికల్ కాలేజీలు పూర్తి చేయడం పెద్ద కష్టమేమీ కాదని, పీపీపీ వల్ల తన మనుషులకు లాభం చేకూర్చాలన్నదే చంద్రబాబు ఆలోచన అని, ప్రజలు మళ్లీ ప్రైవేట్ ఆసుపత్రులకు పోవాల్సిన పరిస్థితిని తెస్తున్నారని మండిపడ్డారు. పేదవాడికి వైద్యం అందాలంటే ఖచ్చితంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీల అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని అనిల్ కుమార్ డిమాండ్ చేశారు.



## డిప్యూటీ సీఎంను కలిసిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ ను అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ శనివారం విజయవాడలో కలిసారు. తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరిగిన సభలో డిప్యూటీ సీఎంకు భారతదేశ ఆయుర్వేద వైద్య రంగ పునరుజ్జీవానికి కృషి చేసిన స్వర్గీయ దీవి గోపాలాచార్యులు జీవిత చరిత్ర పుస్తకాన్ని బహుకరించారు. ఇటీవల వారి స్వగ్రామం నాగాయలంక మండలం భావదేవరపల్లిలో గోపాలాచార్యులు నూతన విగ్రహం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## నేడు గాంధీ క్షేత్రంలో డీఎస్సీ విజేతలకు అభినందన సభ



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మెగా డీఎస్సీ 2025 ద్వారా నియోజకవర్గంలో ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన 275 మంది డీఎస్సీ విజేతలకు ఈనెల 12న అభినందన సభ ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే మండలి శనివారం తెలిపారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో డీఎస్సీ శిక్షణలో ప్రత్యేక గుర్తింపు కలిగిన అవనిగడ్డలో శిక్షణ పొంది వేలాది మంది ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగాలు పొందటం సంతోషదాయకం అన్నారు. ఈ మెగా డీఎస్సీ ద్వారా కృష్ణాజిల్లాలో 1,208 మంది ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధిస్తే, వారిలో 275మంది అవనిగడ్డ నియోజకవర్గం వారే కావటం గర్వకారణం అన్నారు. ఈ సందర్భంగా అవనిగడ్డ గాంధీక్షేత్రంలో ఆదివారం ఉదయం 9 గంటలకు అభినందన సభ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో నియోజకవర్గంలో ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు.

## కలుపు మొక్కల తొలగింపు



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** ఆచార్య ఎన్. జి. రంగ వ్యవసాయ విశ్వవిద్యాలయం, సామాజిక విజ్ఞాన కళాశాల విద్యార్థులచే ఎన్.ఎస్.ఎస్.లో భాగంగా శనివారం కలుపు మొక్కల తొలగింపు నిర్వహించారు. విద్యార్థులు కృషి విజ్ఞాన కేంద్రం పరిసరాలలో ఉన్న కలుపు మొక్కలను తొలగించి, పరిశుభ్రతతో కూడిన వాతావరణం కల్పించారు. వెర్మి కంపోస్ట్ చుట్టూ ఉన్న కలుపు మొక్కలను తొలగించారు.యసమన్వయకర్త డా. డి. సుధారాణి, గృహ విజ్ఞాన శాస్త్రవేత్త డా. జి. కృష్ణవేణి,ఎన్ఎస్ఎస్ ఇంచార్జి డా. వై. బిందు, సమక్షంలో జరిగింది. విద్యార్థుల ఉత్సాహాన్ని ప్రశంసిస్తూ, "పరిశుభ్రత అనేది ఆరోగ్యానికి మూలాధారం, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం" అని పేర్కొన్నారు.విద్యార్థులు పాల్గొనడం ద్వారా సామాహిక సేవా భావం, శ్రమకు విలువ, పరిశుభ్రమైన పరిసరాల ప్రాముఖ్యత వంటి అంశాల్లో విజయవంతంగా ముగిసింది.

## హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, జిల్లా ఎరుఎడ్స్ నియంత్రణ నివారణ సంస్థ సహకారంతో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం ఆధ్వర్యంలో శనివారం చల్లపల్లిలో హెచ్ఐవి/ఎయిడ్స్, సుఖవ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో వైద్యులు డాక్టర్ అవినాష్, డాక్టర్ వంశీకృష్ణలు జెండా ఊపి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. చల్లపల్లిలో పలు కూడలి ప్రదేశాల్లో ఎస్ఈడీ టీవీ మొబైల్ వ్యాన్ ప్రచార రథం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. చల్లపల్లితోపాటు వక్కలగడ్డ గ్రామంలోనూ ప్రచారం కొనసాగింది. ఈ కార్యక్రమంలో క్లస్టర్ లింక్ వర్కర్స్ వి.రజని, పి.దేవి, పి.రుతమ్మ తదితరులు పాల్గొన్నారు.



## పీఎం కృషి యోజన ప్రారంభాన్ని వీక్షించిన బీజేపీ నేతలు

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** భారత ప్రధానమంత్రి మోడీ న్యూఢిల్లీలో శనివారం వర్చువల్ గా ప్రారంభించిన పిఎం కృషి యోజన కార్యక్రమాన్ని నియోజకవర్గ కేంద్రమైన అవనిగడ్డలో బిజెపి నాయకులు రైతులు వీక్షించారు. రామా ఏజెన్సీస్ సింహాద్రి వెంకట శేషగిరిరావు, స్పిక్ & గ్రీన్ స్టార్ కంపెనీ కోలా గోపి లు ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి ధనధాన్య కృషి యోజన కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కో కన్వీనర్ తుంగల వెంకటగిరి, కిసాన్ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ భూపతి సుబ్రమణ్యం, సీనియర్ నాయకులు మునగాల బాలకృష్ణ, చిట్టా ప్రసాద్ లతో పాటు పలువురు రైతులు పాల్గొని ప్రధానమంత్రి లైవ్ ప్రోగ్రాం తిలకించారు. రైతు సోదరులకు, సోదరీ మణులకు 42000 కోట్ల విలువైన వ్యవసాయ ప్రాజెక్టుల బహుమతి అందించడం. అందులో ముఖ్యంగా ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన,పప్పు దినుసులు,ఆత్మనిర్భర్ మిషన్,మరియు మౌలిక సదుపాయాలనిది,పశు సంవర్ధక, మత్య, ఆహార ప్రాసెసింగ్ రంగాలలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఈ రోజు 1100 కి పైగా ప్రాజెక్టుల వర్చువల్ గా ప్రారంభం, శంఖు స్థాపన చేసారు. వ్యవసాయదారులకు పశు పోషకులకు మత్స్యకారులకు ఎన్నో ప్రోత్సాహాలు అందిస్తున్న ఎన్డీఏ ప్రభుత్వం గత నెల 22న జిఎస్టి సవరణ చేయటం, రైతులకు మధ్యతరగతి వారికి పేద ప్రజలకు ఎంతో మేలు జరిగింది, తద్వారా అనేక మంది రైతు కుటుంబాలు,మధ్య తరగతి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ప్రధాని నరేంద్ర మోడీకి నిర్మలా సీతారామన్‌కి ధన్యవాదాలు తెలిచేసారు

## కోటి సంతకాల పోస్టర్ను ఆవిష్కరించిన వైసీపీ ఇంచార్జ్ ఉప్పాల రాము



**పెడన, మేజర్ న్యూస్ :** పేదలపై చంద్రబాబుకి ఇంత కక్ష ఎందుకు అని కూటమి ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడుతూ కోటి సంతకాల పోస్టర్ను ఆవిష్కరించడం జరిగిందని వైసిపి పెడన నియోజకవర్గ ఇన్చార్జి ఉప్పాల రాము అన్నారు. ఈ మేరకు వైయస్ఆర్ సీపీ కార్యాలయంలో పెడన నియోజకవర్గ నుంచి విచ్చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి కోటి సంతకాల సేకరణ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉప్పాల రాము మాట్లాడుతూ నేటి నుంచి పెడన నియోజకవర్గ ప్రతి గ్రామాలలో రచ్చబండ కార్యక్రమం మొదలు పెడతామన్నారు. అక్టోబర్ 28న నియోజకవర్గ కేంద్రాల్లో భారీ ర్యాలీలు, నవంబర్ 12న జిల్లా కేంద్రాల్లో భారీ ర్యాలీ చేపట్టి వినతిపత్రాలిస్తాం అని చెబుతూ, నవంబర్ 23న జిల్లా కేంద్రాల నుంచి సంతకాల పత్రాలు కేంద్ర కార్యాలయానికి పంపిస్తామన్నారు. నవంబర్ 24న సంతకాల సేకరణ పత్రాలు కేంద్ర కార్యాలయానికి చేరుకుంటాయి అని పేర్కొన్నారు. నవంబర్ 25న జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో గవర్నర్ కు కోటి సంతకాలను అందజేస్తాం పని స్పష్టం చేశారు. రాష్ట్రంలో పెద్ద ప్రజా ఉద్యమం ప్రారంభం కాబోతుంది, 45 రోజులకు పైగా ఈ కార్యక్రమం కొనసాగుతుంది, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పై ప్రజా ఉద్యమం చేపట్టి గవర్నర్ దృష్టికి తీసుకెళతాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పెడన నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దరఖాస్తుల స్వీకరణ గడువు ఈ నెల 20 వరకు పొడిగింపు

**విజయవాడ బ్యూరో, అక్టోబర్ 11, మేజర్ న్యూస్ :** విజయవాడలోని ప్రభుత్వ డెంటల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో ఖాళీగా ఉన్న పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదిక భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరణ గడువును ఈనెల 20 తేది వరకు పొడిగించడం జరిగిందని ప్రభుత్వ డెంటల్ కాలేజ్ & హాస్పిటల్ ప్రిన్సిపల్ డా. కె. శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. డెంటల్ హైజినిస్ట్,డెంటల్ టెక్నీషియన్,డెంటల్ మెకానిక్ విభాగాలలో ఒక్కొక్క పోస్టునకు దరఖాస్తులు ఆహ్వానించడం జరిగిందని అన్నారు.జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఎంపిక కమిటీ (డిఎస్ సి) ద్వారా పోస్టులను భర్తీ చేయనున్నామన్నారు.ఈ నెల 20 వ తేదీ దరఖాస్తుల స్వీకరణ తుది గడువని, అభ్యంతరాల అనంతరం ఎంపిక కమిటీ ఈ నెల 27న తుది ఎంపికైన అభ్యర్థుల జాబితా ప్రకటించటం జరుగుతుందన్నారు. ఇతర వివరాలు, అర్హతలకు సంబంధించి https://gdchvja.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచటం జరిగిందని ప్రభుత్వ డెంటల్ కాలేజ్ & హాస్పిటల్ ప్రిన్సిపల్ ఆ ప్రకటనలో తెలిపారు.

# స్టేట్ మాస్టర్స్ స్విమ్మింగ్ కాంపిటేషన్స్‌లో జగ్గయ్యపేట స్విమ్మర్స్ విజయదుందుభి




**జగ్గయ్యపేట, అక్టోబర్ 11, మేజర్ న్యూస్ :** పట్టణానికి చెందిన రాష్ట్రస్థాయిలో జరిగిన స్విమ్మింగ్లో మొత్తం 62 పథకాలు సాధించి రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు. మొత్తం పతకాలు 62, పసిడి పతకాలు 38, రజిత పతకాలు 17, కాంస్య పతకాలు 9, మాస్టర్స్ ఆక్వాటిక్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు ది.10-10-2025 న గుంటూరు మున్సిపల్ స్విమ్మింగ్ పూల్‌లో నిర్వహించిన 8వ ఆంధ్రప్రదేశ్ స్టేట్ మాస్టర్స్ స్విమ్మింగ్ ఛాంపియన్స్ పోటీలలో జగ్గయ్యపేట స్విమ్మర్స్ వివిధ విభాగాల్లో మొత్తం 64 పతకాలు సాధించారు. ఈ పోటీలను ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు ప్రారంభించాగా ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్ హరినాథ్ విజేతలకు పతకాలు. ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ పోటీలల్లో ఎన్.టి.ఆర్ జిల్లా జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మింగ్ అసోసియేషన్ నుండి 11 మహిళలు,9 మంది పురుషులు మొత్తం 19 మందితో కూడిన జట్టు స్విమ్మర్లు పాల్గొన్నారు.విజేతలు - సాధించిన పతకాల వివరాలు ఇలా ఉన్నాయి.కస్తాల ఏసు మణి 65+, పసిడి 4,భోగిరెడ్డి వన నాగలక్ష్మి 60+, పసిడి 4జంపాని శారద 60+, పసిడి 4,పోట్టాబత్తిన లక్ష్మి 55+, పసిడి 4,యలదండి ఉమామహేశ్వరి 55+, పసిడి 1, రజితం 2,ఏనుగుల సీతారామమ్మ 50+, పసిడి 4 యన్నకుల ఉషారాణి 50+, పసిడి 1, రజితం 3, కూరపాటి సరిత దేవి 40+, పసిడి 1, రజితం 1, కాంస్య 2.తుమ్మడపు నాగమణి 45+, పసిడి 4.చిట్టిప్రోలు రాధా 45+, పసిడి 2, రజితం 2,ఎండ్లవెంకటరమణమ్మ 40+ పసిడి 1, రజితం 2,గంజి మోహన్ బాబు 70+,పసిడి 3, రజితం 1,యన్నకుల రాంబాబు 55+, పసిడి 1, రజితం 1, కాంస్య 1, డాక్టర్ సామినేని దీపక్ కుమార్ 45+, కాంస్య 2.కూచిపూడి శ్రీనివాస్ 45+, రజితం 2 కొండ అశ్విని ప్రసాద్ 35+,పసిడి 1, రజితం 2..కోజ గోపి 30+,పసిడి 2, రజితం1, కాంస్య 1.దిడ్డి కృష్ణ 50+ రజితం1, కాంస్య 2.గుంటుపల్లి సాయి భరత్ 25+,పసిడి 1, రజితం 2,కోచ్ దంపతులు పొట్టాబత్తిన పాండురంగరావు-లక్ష్మి, సందీప్, ఆధ్వర్యంలో టీం మేనేజర్ అన్నంనీడి కళ్యాణ్ సారథ్యం వహించారు. ప్రయాణానికి అసోసియేషన్ అధ్యక్షుడు మందడపు శ్రీనివాస్ స్లీపర్ బస్‌ను తన సౌజన్యముతో ఏర్పాటు చేశారు. స్విమ్మర్స్ అందరికీ జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య),మాజీశాసనసభ్యులు సామినేని ఉదయభాను, కేడీసీసీ చైర్మన్ నెట్టెం రఘురాం, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, శాసనసభ్యులు, డ్రీమర్స్ స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షులు మందడపు శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ కలలి నరేష్, పరిణయం రమాదేవి, కుర్ర శ్రీనివాస్, గంధం రాంబాబు, తుమ్మడుపు నారాయణ, కో కన్వీనర్ యలదండి శ్రీనివాసరావు, కృష్ణా స్విమర్స్ వ్యవస్థాపక అధ్యక్షులు డి.ఎస్.పి.మోటపోతుల కిషోర్ బాబు, అధ్యక్షులు కరుణాకర్.పూర్వ అధ్యక్ష, కార్యదర్శులు రాటకొండ శ్రీనివాస్, చెరుకూరి రమేష్, గోగిశెట్టి మహేష్, పిన్నెల్లి పాండు రంగారావు, సీనియర్ స్విమ్మర్ లు దూళిపాళ్ల లక్ష్మణరావు, మార్షల్ స్టాలిన్, ఎస్ కె బాజాని శుభాకాంక్షలు తెలిపారు.

## స్వచ్ఛ పంచాయతీ రాష్ట్ర అవార్డు గ్రామానికి గర్వకారణం



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** స్వచ్ఛ పంచాయతీగా స్వచ్ఛాంధ్ర రాష్ట్రస్థాయి అవార్డు సాధించటం చల్లపల్లి గ్రామానికి ఎంతో గర్వకారణమని చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి అన్నారు. శనివారం స్వచ్ఛ చల్లపల్లి 3618వ రోజు స్వచ్ఛసేవలో కార్యదర్శి పివి. మాధవేంద్ర రావు, శానిటరీ ఇన్స్పెక్టర్ సూర్యప్రసాద్, సచివాలయ ఉద్యోగులతో కలిసి పాల్గొని స్వచ్ఛ కార్యకర్తలతో కలిసి సేవలందిం చారు. జాతీయ రహదారిపై కాసానగర్ జంక్షన్ సమీపంలో కార్యకర్తలు స్వచ్ఛసేవలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కృష్ణకుమారి మాట్లాడుతూ, వైద్యదంపతులు డాక్టర్ డిఆర్ కె.ప్రసాద్- డాక్టర్ పద్మావతి దంపతుల నేతృత్వంలో జరుగుతున్న స్వచ్ఛసేవాయజ్ఞం ఎందరికో స్ఫూర్తిగా నిలిచిందన్నారు. స్వచ్ఛ చల్లపల్లి కార్యక్రమంతో చల్లపల్లి రూపురేఖలు ఎంతో మారాయన్నారు. స్వచ్ఛకార్యకర్తల నిస్వార్ధసేవలు, పారిశుధ్య కార్మికుల సేవలు, స్వచ్ఛఉద్యమ స్ఫూర్తి, పంచాయతీ పాలవకర్గం, సిబ్బంది సహకారం, స్వచ్ఛఆంధ్ర అవార్డు సాధించేందుకు దోహదపడిందన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ చల్లపల్లి రథసారథులు డాక్టర్ డిఆర్ కె.ప్రసాద్, డాక్టర్ పద్మావతి, ప్రముకులు డాక్టర్ మాలెంపాటి గోపాలకృష్ణయ్య, ప్రాతూరి శాస్త్రి, అడపా గురవయ్య, సజ్జా ప్రసాద్, భోగాది వాసుదేవరావు, చెకోల్సు వెంకటేశ్వరరావు, పల్నాటి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## 455 కెఎల్ సామర్థ్యం గల మంచినీటి రిజర్వాయర్ ప్రారంభం





**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్ వన్ పరిధిలోగల 46వ డివిజన్‌లో భీముని వారి పేట కొండ ప్రాంతంలో గల యానాదుల బజార్‌లో 455 కిలో లీటర్ల సామర్థ్యం గల మంచినీటి రిజర్వాయర్ను శనివారం ఉదయం నగరపాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సర్కిల్ వన్ పరిధిలోని కొండ ప్రాంతాలలో ప్రజలకు త్రాగునీటి సౌకర్యం మరింత మరుగుపరిచేందుకు నూతనంగా త్రాగునీటి రిజర్వాయర్ మున్సిపల్ సాధారణ నిధులు రూ. 1.7 కోట్ల రూపాయలతో నిర్మించటమే కాకుండా ప్రారంభించుకొని త్రాగునీరు ప్రతి ఒక్కరికి అందేటట్టు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె శ్రీనివాస్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## రెవిన్యూ డివిజన్ నూతన కమిటీ ఎన్నిక

### అధ్యక్షులుగా బొల్లెపొగు మోహన్

**తిరువూరు మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ రెవిన్యూ డివిజన్ అసోసియేషన్ అధ్యక్షుడుగా తిరువూరు రెవెన్యూ కార్యాలయానికి చెందిన సీనియర్ అసిస్టెంట్ బొల్లె పోగు మోహన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం తిరువూరులో జరిగిన సమావేశమునకు తిరువూరు తహసీల్దార్ యం.ఉదయ భాస్కర్, డిప్యూటీ తహసీల్దార్ నాగమణి ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. తిరువూరు రెవెన్యూ డివిజనల్ ఉపాధ్యక్షులుగా విస్సన్నపేట తహసిల్దార్ కె.లక్ష్మి కళ్యాణి, డిప్యూటీ తహసీల్దార్ విజయభాస్కర్ రెడ్డి, తిరువూరు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మరకల వెంకటేశ్వరరావు, విస్సన్నపేట డిప్యూటీ తాసిల్దార్ గద్దల నాగమణి, సెక్రటరీ గా విసన్నపేట డిప్యూటీ తహసీల్దార్ బి శివనాగరాజు, ట్రెజరర్ గా గంపలగూడెం డిప్యూటీ తాసిల్దార్ యన్. అరవింద్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఏ కొండూరు జూనియర్ అసిస్టెంట్ రాము, తిరువూరు రెవెన్యూ డివిజనల్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ తిరుపతిరావు, విస్సన్నపేట రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుజాత, ఆర్డిఓ కార్యాలయ ఆఫీస్ సబార్డినేట్ నరసింహారావు లను ఎన్నికల అధికారుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన బి.మోహన్ మాట్లాడుతూ రెవెన్యూ ఉద్యోగుల సమస్యల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తానని, డివిజన్ స్థాయిలో రెవెన్యూ ఉద్యోగుల ప్రతి సమస్యకు పరిష్కారం చూపే దశగా తన శక్తి వంచన లేకుండా అందరిని కలుపుకొని పనిచేస్తానని, ప్రభుత్వం నుండి మనకు రావాల్సిన ప్రతి విషయంలో జిల్లా, రాష్ట్ర నాయకత్వంతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నాననీ ఆయన అన్నారు. ఈ సందర్భంగా నూతనముగా ఎన్నికైన అసోసియేషన్ సభ్యులందరికి రెవిన్యూ ఉద్యోగులు అభినందనలు తెలియజేసినారు.

# రైతు సాధికారత లక్ష్యంగా సరికొత్త పథకాలు





**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 11, మేజర్ న్యూస్ :** రైతుల క్షేమం, సంక్షేమం లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు సరికొత్త పథకాలు ప్రవేశపెడుతున్నాయని.. వీటిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా సాధికారత సాధించవచ్చని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. శనివారం గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ న్యూఢిల్లీలోని ఇండియన్ అగ్రికల్చర్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో జరిగిన కార్యక్రమంలో రూ. 24 వేల కోట్లతో ధన ధాన్య కృషి యోజన (పీఎండీడీకేవై) పథకంతో పాటు రూ. 11,440 కోట్లతో పప్పు ధాన్యాల్లో ఆత్మనిర్భరతా మిషన్‌ను ప్రారంభించారు. అదేవిధంగా వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాలకు సంబంధించిన వివిధ ప్రాజెక్టులను జాతికి అంకితం చేయడంతో పాటు మరికొన్ని ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టరేట్ నుంచి కలెక్టర్ డా. జి.లక్ష్మీశ వర్చువల్‌గా వీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ వ్యవసాయ, అనుబంధ రంగాల్లో స్వయంసమృద్ధి, సుస్థిర ప్రగతి లక్ష్యంగా ప్రభుత్వాలు వివిధ పథకాలు, కార్యక్రమాలు ప్రారంభిస్తున్నాయని.. వీటిపై అవగాహన పెంపొందించుకొని సద్వినియోగం చేసుకోవడం ద్వారా సాగును లాభసాటిగా మార్చుకొని, ఆర్థికంగా ఎదగొచ్చని పేర్కొన్నారు. జిల్లాలో రైతులను ప్రకృతి వ్యవసాయం దిశగా కూడా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. పాడి రంగంలో మంచి వృద్ధికి అవకాశమున్న నేపథ్యంలో జిల్లా, నియోజకవర్గాల దార్శనిక ప్రణాళికల్లో అందుకు సంబంధించి స్పష్టమైన లక్ష్యాలను ఏర్పరుచుకొని వాటి సాధనకు గౌరవ ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో కృషిచేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. విజయవాడ నగరంలోని రాష్ట్ర వ్యవసాయ అధికారుల సంఘ భవనం (రైతు నిలయం) నుంచి కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించడానికి ఏర్పాట్లు చేయగా.. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, ఉద్యాన అధికారి పి.బాలాజీ కుమార్, ఏడీఏ జ్యోత్స్న, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాణసంచా తయారీ, నిర్వహణ, నిల్వల ప్రక్రియలో భద్రతా ప్రమాణాలు తప్పనిసరి

## భద్రతా నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన, అగ్నిమాపక సేవల శాఖ డైరెక్టర్ జనరల్ పీవీ రమణ

**విజయవాడ, అక్టోబరు 11, మేజర్ న్యూస్:** బాణసంచా తయారీ, నిర్వహణ, నిల్వ ప్రక్రియలలో భద్రతా ప్రమాణాలను పాటించి అగ్ని ప్రమాదాలు, పేలుళ్లను నివారించేందుకు నిర్దేశించిన ప్రామాణిక నిర్వహణ విధానాలను ఖచ్చితంగా పాటించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన, అగ్నిమాపక సేవల శాఖ డైరెక్టర్ జనరల్ పీవీ రమణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పేలుడు పదార్థాల నియమాలు, 2008 కి అనుగుణంగా, లైసెన్స్ పొందిన తయారీదారులు విధిగా భద్రతా చర్యలను పాటించాలని వీటిలో ముఖ్యంగా తయారీ భవనాలు బేస్మెంట్లు లేకుండా ఒకే అంతస్తు నిర్మాణాలుగా ఉండాలన్నారు. బాణసంచా తయారీ షెడ్లు ఒకదానికొకటి, జనావాస ప్రాంతాల నుండి కనీసం 45 మీటర్ల సురక్షిత దూరంలో ఉండాలన్నారు. కర్మాగారాల్లో దూళి, దుమ్ము లేకుండా తగిన జాగ్రత్తలతో గృహ నిర్వాహక పద్ధతులను పాటించాలన్నారు. ఫ్యాక్టరీ లోపల ఎటువంటి ఫైర్ సంబంధిత మంటలు, ధూమపానం, అగ్గిపెట్టెలు, లైటర్లు, మొబైల్ ఫోన్లు ఖచ్చితంగా నిషేధించబడ్డాయన్నారు. తయారీ కార్యకలాపాలు ఉదయం 7:30 నుండి సాయంత్రం 5:30 వరకు మాత్రమే కార్యకలాపాలు నిర్వహించుకోవాలన్నారు. రసాయన మిక్సింగ్ వంటి ప్రమాదకర ప్రక్రియలను మానవ తప్పిదాలను తగ్గించడానికి ఆటోమేటిగా చేయాలన్నారు.

పేలుడు పదార్థాలను నిర్వహించడానికి స్పార్కింగ్ కాని సాధనాలను మాత్రమే ఉపయోగించాలన్నారు. ప్రతి కార్మికుడు వ్యక్తిగత రక్షణ పరికరాలు ధరించాలన్నారు. 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారిని, మద్యం సేవించిన వారిని ఫ్యాక్టరీలోకి అనుమతించకూడదన్నారు. ఉద్యోగులకు భద్రతా విధానాలు, అత్యవసర ప్రతిస్పందనలపై సమగ్ర శిక్షణ ఇవ్వాలన్నారు. కార్మికులకు జీవిత బీమా, వైద్య బీమా పాలసిని చేయాలన్నారు. ఫ్యాక్టరీలలో ఆటోమేటిక్ అగ్ని గుర్తింపు వ్యవస్థలు, తగిన అగ్నిమాపక యంత్రాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. లైసెన్స్ పొందిన తయారీదారులు అందరూ మార్గదర్శకాలను పాటించాలని, తద్వారా సురక్షితమైన పని వాతావరణాన్ని ఏర్పరచి, ప్రజా భద్రతకు భరోసా ఇవ్వాలన్నారు. భద్రతా నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని డైరెక్టర్ జనరల్ పీవీ రమణ తెలియజేశారు.

# నూతనంగా నిర్మించిన డాగ్ కెనాల్స్ ప్రారంభించిన సీపీ









**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్:**
ఎన్.టి.ఆర్.జిల్లా పోలీసు కమిషనరేట్ పరిధిలో ప్రముఖులు, వి.వి.ఐ.పి.లు, ముఖ్య వ్యక్తులు విచ్చేసే సమయంలో వారి భద్రత విషయంలో, వివిధ బందోబస్తులలో, నార్కోటిక్స్, నేర పరిశోధనలలో, ప్రముఖుల పర్యటనలలో ఎటువంటి సంఘటనలు జరుగకుండా ప్రశాంతంగా జరిగేందుకు ముందస్తు చర్యలలో బాగంగా ఎక్సప్లోజివ్స్‌లను గుర్తించేందుకు తనిఖీలను నిర్వహించేందుకు శిక్షణ ఇచ్చిన డాగ్ లను ఉపయోగించడం జరుగుతుంది. వాటికోసం ఆగస్టు నెలలో సిటీ ఆర్మడ్ రిజర్వ్ గ్రౌండ్ సమీపంలోని డాగ్స్ కెనాల్ వద్ద డాగ్ కెనాల్స్ లను నిర్మించడానికి భూమి పూజ నిర్వహించిన సంగతి విధితమే...... ఈ నేపథ్యంలో ఈ రోజు నూతనంగా నిర్మించిన సదరు డాగ్ కెనాల్ లను నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు లాంఛనంగా ప్రారంభించడం జరిగింది. ఈ క్రమంలో ముందుగా శిక్షణ తీసుకున్న పోలీసు డాగ్స్ పోలీసు కమిషనర్‌కి స్వాగతం పలికి గౌరవ వందనం సమర్పించాయి. అనం తరం శిక్షణ తీసుకున్న డాగ్స్ వాటి మెళుకువలను పోలీసు అధికారుల ముందు ప్రదర్శన చేశాయి. ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబుతో పాటు, అడ్మిన్ డి.సి.పి. కె.జి.వి. సరిత, డి.సి.పి. కె.తిరుమలేశ్వర రెడ్డి, డి.సి.పి. ఏ.బి.టి.ఎస్. ఉదయ రాణి, సి. ఎస్.డబ్ల్యూ ఎస్.వి.డి.ప్రసాద్ ఏ.ఆర్. ఏ.డి.సి.పి. కె.కోటేశ్వర రావు, ఎ.సి. పి.లు, ఆర్.ఐ.లు, ఆర్.ఎస్.ఐ.లు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పూర్తిస్థాయిలో డీసిల్టింగ్ పనులను నిర్వహించాలి

## కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో డీసిల్టింగ్ పనులను పూర్తిస్థాయిలో నిర్వహించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శనివారం ఉదయం శాఖాధిపతులతో నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్ లో అన్నారు. పిన్నమనేని పాలి క్లినిక్ రోడ్, ఫైవ్ రూట్, బెంజ్ సర్కిల్ నుండి రామవరప్పాడు వెళ్లే సర్వీసు రోడ్డు ప్రాంతాలలో పూర్తి స్థాయిలో డీసిల్టింగ్ పనులను నిర్వహించి, రోడ్డు మీద వర్షపు నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, అధికారులు పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ వర్షం పడిన వెంటనే మాన్సూన్ రెస్పాన్స్ టీం వారు తీసుకోవాల్సిన చర్యలు, తొలగించాల్సిన వర్షపు నీటి నిల్వలను పర్యవేక్షిస్తుండాలని అధికారులను ఆదేశించారు. వర్షపు నీటి నిల్వలను తీసే గల్ఫర్లు వర్షపు నీటి నిల్వలను తీసే గల్ఫర్లు, సక్కర్ మెషిన్లు, వాహనాలు, సిద్ధంగా ఉంచుకోవాలని వెహికల్ డిపో ఇంజనీరింగ్ సిబ్బంది, పారిశుద్ధ సిబ్బందితో సమన్వయంతో ఎటువంటి అవసరాలున్న వెంటనే తీర్చుకోవాలని అధికారులను ఆదేశించారు. వర్షాలు పడితేనే కాకుండా నగరంలో నిరంతరాయంగా డీసిల్టింగ్ పనులను ఎప్పటికప్పుడు నిర్వహించాలని, ముఖ్యమైన ప్రదేశాలలో అవసరమైన వాహనాలన్నిటిని ఉపయోగించి డీసిల్టింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

# సమాన అవకాశాలతోనే సమాజ పురోగతి



**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 11, మేజర్ న్యూస్ :** వివక్ష అనే దానికి తావులేకుండా బాలికలకు సమాన అవకాశాలు కల్పించినప్పుడే సమాజం పురోగతి సాధిస్తుందని, బాలికా విద్య, హక్కుల పరిరక్షణకు సమష్టిగా కృషిచేయాల్సిన అవసరముందని డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం అన్నారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా శనివారం శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ, చైల్డ్ రైట్స్ అడ్వొకసీ ఫౌండేషన్ (సీఆర్‌ఏఎఫ్) ఆధ్వర్యంలో భాగస్వామ్య పక్షాలకు ప్రత్యేక వర్క్‌షాప్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఆర్‌వో లక్ష్మీనరసింహం మాట్లాడుతూ బాలికా విద్య, ఆరోగ్యం, హక్కుల పరిరక్షణబీ సామాజిక వివక్షను రూపుమాపడం, బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేయడం తదితరాల్లో సమన్వయ శాఖల అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలని కోరారు. గ్రామ స్థాయిలో బాలల సంక్షేమం, భద్రతా కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. బాలికల హక్కులతో పాటు ఆధునిక సాంకేతిక ప్రపంచంలో ఎదురవుతున్న సవాళ్లపై విద్యా సంస్థల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ నెల 18వ తేదీ వరకు వివిధ రకాల పోటీలు కూడా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో అతిథులు అంతర్జాతీయ బాలికా దినోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీడీపీవో పి.భానుమతి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు రాధ కుమారి, డీసీపీవో ఎం.రాజేశ్వరరావు, సీఆర్‌ఏఎఫ్ డైరెక్టర్ ఫ్రాన్సిస్ తంబి, సమగ్రశిక్ష అధికారి శిరీష రాణి, ఎంఈవో పుష్పలత, చిన్నారులు, వివిధ శాఖల అధికారులు తదితరులు హాజరయ్యారు.

# విలువలతో కూడిన విద్యను అందించండి



(మొదటిపేజీ తరువాయి)

నియామకం పొందిన ఉపాధ్యాయులు భావి భారత పౌరులను తీర్చిదిద్దడంలో తమ వంతు పాత్రను సక్రమంగా నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా, ఎచ్చర్ల శాసనసభ్యులు నడకుదుటి ఈశ్వరరావు, ప్రగతి విద్యాసంస్థల చైర్మన్ సనకా పూర్ణచంద్రరావు, జిల్లా విద్యాశాఖ అధికారి పి.వి.జె. రామారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న నూతన ఉపాధ్యాయులకు ధ్రువీకరణ పత్రాలను మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజాల చేతుల మీదుగా అందజేశారు.

# సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై షాపింగ్ ఉత్సవాన్ని విజయవంతంగా నిర్వహించాలి





మచిలీపట్నం మేజర్ న్యూస్ : ఈనెల 13 నుండి 19వ తేదీ వరకు నగరంలోని జడ్పీ కన్వెన్షన్ హాల్లో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై షాపింగ్ ఉత్సవాన్ని సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని సంయుక్త కలెక్టర్ ఎం.నవీన్ అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం సంయుక్త కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో షాపింగ్ ఉత్సవం ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే నగరంలోని జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాలులో ఈనెల 13వ తేదీ సోమవారం నుండి 19వ తేదీ దీపావళి వరకు షాపింగ్ ఉత్సవాన్ని నిర్వహించాల్సి ఘనంగా నిర్వహించాల్సి ఉంటుందన్నారు. జిల్లా అధికారులందరితో వాణిజ్య పన్నుల శాఖ అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. జిల్లా అధికారులందరూ బాధ్యత తీసుకోవాలని, ఉత్సవానికి సంబంధించి ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు వారికి చెందిన ప్రదర్శన శాలలతో పాటు ఇతర ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా వాణిజ్య పన్నుల శాఖ, వ్యవసాయ, పరిశ్రమలు, మెప్మా,డి ఆర్ డి ఏ, రవాణా తదితర ప్రధానమైన శాఖలు వారి పరిధిలో తగ్గిన జీఎస్టీ లను బ్యానర్ల రూపంలో తెలియజేయడంతో పాటు సంబంధిత వ్యాపారస్తులను కూడా భాగస్వాములు చేయాలన్నారు.

తగ్గింపు కూపన్లు ఇచ్చి ప్రజలను ప్రోత్సహించా లన్నారు. ఉత్సవాల నిర్వహణపై అధికారులు అందరికీ విధులు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశామని, అప్పగించిన పనులను సజావుగా నిర్వర్తించాల న్నారు. ఈ ఉత్సవానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చే అవకాశం ఉన్నందున జడ్పీ కన్వెన్షన్ హాలు పరిసరాలు అంతా కూడా పారిశుధ్యం సజావుగా నిర్వహించాలన్నారు. ఈ ఉత్సవాలలో స్వయం సహాయక సంఘాల మహిళలను కూడా భాగస్వాములు చేయాలన్నారు. ఈ సమావేశంలో వాణిజ్య పన్నుల శాఖ సంయుక్త కమిషనర్ కల్పన, సహాయ కమిషనర్ సుబ్రహ్మణ్యం, డిఐసి జి ఎం ఆర్ వెంకటరావు, మెప్మా పీడీ సాయిబాబు, జిల్లా అగ్నిమాపక అధికారి ఏసురత్నం, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, ఇన్చార్జి డిటిఓ శ్రీనివాస్, తహసీల్దారులు నాగభూషణం,మధుసూదన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ ఉపాధ్యాయులను రెగ్యులర్ చేసి మాట నిలబెట్టుకోవాలి



## రాష్ట్ర అధ్యక్షులు బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

విజయవాడ మేజర్ న్యూస్ :అధికారంలోకి వచ్చిన వెంటనే రెగ్యులర్ ఉపాధ్యాయులుగా చేస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిందనీ శనివారం ధర్నా చౌక్ లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చాలాసార్లు రెగ్యులర్ చేయాలని అధికారులను కలసి వినతి పత్రాలు ఇవ్వటం జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు, లోకేష్ కలవడం జరిగింది. మేము 20 సంవత్సరాలు గా కాంట్రాక్టు ఉద్యోగస్తులుగా పని చేస్తున్నాము. మేము ప్రభుత్వానికి వ్యతిరేకం కాదు కూటమి ప్రభుత్వం ఎలక్షన్ కి ముందు ఇచ్చిన హామీని మేము విజ్ఞాపన సభ ద్వారా ప్రభుత్వాన్ని అర్థిస్తున్నాము. 25 సంవత్సరాలుగా నష్టపోయిన మేము రెగ్యులర్ చేయాలి ఉద్యోగుల కాలపరిమితి వయస్సు 60 సం" నుండి 62 సంవత్సరాల కి పొడిగించాలి. ఏడాదికి 11 నెలల జీతం మాత్రమే ఇస్తున్నారు, ఒక నెల సెలవు నేల జీతం కూడా కలిపి12 నెలల జీతం ఇవ్వాలనీ, 4072 మంది ఉపాధ్యాయుల్లో రిటైర్మెంట్ పొందిన వారి కి మినిమం 20 వేల పెన్షన్, అందరికీ హెల్త్ కార్డులు జారీ చేయాలి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాం ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ కామేష్ రెడ్డి, ట్రెజరర్ ఎస్.శాస్త్రి,వర్కింగ్ ప్రెసిడెంట్ బాలిరెడ్డి, కమిటీ సభ్యులు రాంబాబు, ఎం.ఎమ్.అప్పలరాజు, కె.చంద్రశేఖర్ రెడ్డి, జై చంద్రారెడ్డి, మల్లేష్, రాఘవేంద్ర,రాజగోపాల్ నాయుడు, రామారావు, లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

# గత 30 ఏళ్లుగా పాలకేంద్ర ఆదాయాన్ని బొకేస్తోంది హను కాదా?

## మున్సిపల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ కాజా



పెడన, మేజర్ న్యూస్: షాదీ ఖానా ప్రహరీ గోడల శిలాఫలకంపై అప్పటి మున్సిపల్ చైర్ పర్సన్ శేషగిరి రావు పేరు లేదు అనేదాన్ని కప్పిపుచుకునే కల్లబొల్లి మాటలు టిడిపి నాయకులు చేస్తున్నారని తనను ఉద్దేశించి మాట్లాడిన మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ హన్నూ గత 30 ఏళ్లుగా పాలకేంద్ర ఆదాయాన్ని స్వాహా చేయడం నిజం కాదా అని మున్సిపల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ కాజా ఆరోపించారు. ఈ మేరకు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శనివారం పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ కాజా మాట్లాడుతూ ప్రహరీ గోడ పై ఉన్న శిలాఫలకం లో దివంగత నేత ఎర్ర శేషగిరిరావు పేరు లేకపోవటాన్ని తాను ప్రశ్నిస్తే ఏదో ఒక కల్లబొల్లి మాటలు చెప్పి తప్పించుకుంటున్నారే తప్ప సరైన సమాధానం టిడిపి నాయకులు చెప్పలేకపోయారని అన్నారు. తాను ఆర్టీవో కార్యాలయంలో అటెండర్ గా పనిచేశానని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ హన్నూ పాత్రికేయ సమావేశంలో చెప్పటం అటెండర్‌కి సాఫ్ట్వేర్ ఉద్యోగికి వేలిముద్ర వేసుకునే తనకేం తెలుసని ప్రశ్నించాడు. ఓ టి ఎస్ ఐ సాఫ్ట్వేర్ కంపెనీ ఉద్యోగిగా అసోసియేట్ లెడ్ సాఫ్ట్వేర్ ఇంజనీర్‌గా పనిచేశానని తెలిపారు. తన వద్ద సాఫ్ట్వేర్ ఇంజనీర్ సర్టిఫికెట్ కూడా ఉందని కావాలంటే చూసుకోవాలని పేర్కొన్నారు. అధికారంలో ఉన్నప్పుడు నువ్వు చేసిన అవినీతిని ఒక్కొక్కటిగా రోజుకు బయటికి తీస్తానని హెచ్చరించారు.తాను ఒకటవ తరగతి నుండి బీసీ సర్టిఫికెట్ ఉందని నా తండ్రి 35 సంవత్సరాలు వ్యాపారం చేశాడని కావాలంటే పల్లెటూర్లు వెళ్లి తెలుసుకోవలసిందిగా అన్నారు. నాలుగో వార్డ్ లో జామియా మసీదుకు విజయవాడకు చెందిన ఒక ప్రముఖ వ్యక్తి ఒకటిన్నర లక్షల రూపాయలు నగదు ఇస్తే సగం పైగా దొంగిలించి మిగతా వాటితో ఆ యొక్క జామియా మసీదా అభివృద్ధి పనులు చేసింది నువ్వు కాదా అని ప్రశ్నించారు. అంతేగాక తన వార్డులో స్కూలు నిర్మాణాన్ని ఆపి చిన్న పిల్లల ఉసురుపోసుకున్నది నువ్వు కాదా అని చెబుతూ మాజీ మున్సిపల్ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు సంబంధించిన 18 సెంట్లు ఆక్రమించుకున్నాడని వైసీపీకి నాయకులకు తెలిపింది నువ్వు కాదా అని మాట్లాడుతూ దానికి సంబంధించిన సాక్షాదారాలు తన వద్ద ఉన్నాయని చెబుతూ ఇప్పుడు ఏమి ఎరగని వాడిలా బొడ్డు వేణుగోపాలరావు వైపు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. అంతేకాక బ్రాహ్మణులకు సంబంధించిన పూర్వపు పొలాలు అన్నీ కూడా దోచేశాడని దానికి సంబంధించిన చిట్టాను కూడా త్వరలోనే బయటికి మీడియా సాక్షిగా వెలుగులోకి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి కౌన్సిల్ సభ్యులు కటకం ప్రసాదు, సిరివెళ్ల జయషు, కో ఆప్షన్ సభ్యుడు మున్నా, హుమాయున్ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వెలిగిన వీధిలైట్లు..



గన్నవరం, అక్టోబర్ 11, మేజర్ న్యూస్ : గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు దృష్టికి వెళ్లిన పలు సమస్యలు గంటల వ్యవధి లోనే పరిష్కారం అవుతున్నాయి. ఇందుకు ఉదాహరణగా శుక్రవారం గన్నవరం లో జరిగిన సంఘటనను చెప్పవచ్చు. తమ బజారులో వీధిలైట్లు లేక ఇబ్బంది పడుతున్నామని ఓ విద్యార్థిని ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేసింది. ఆ విద్యార్థిని ధైర్యానికి ముగ్ధుడైన యార్లగడ్డ వెంటనే స్పందించి శనివారం సాయంత్రంలోగా వీధిలైట్లు ఏ ర్పాటు చేయాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు రంగంలో దిగిన పంచాయతీ సిబ్బంది శని వారం మధ్యాహ్నానికి విద్యుత్ స్తంభాలకు కొత్తగా ఎల్ఈడి వీధిలైట్లు ఏర్పాటు చేసి, సాయంత్రానికి వీధంతా పట్టప గలు మాదిరిగా కాంతివంతం చేశారు. వివరాల్లోకి వెళితే శుక్రవారం రాత్రి గన్నవరం సివిల్ కోర్టు సమీపంలో క్రికెట్ బాక్స్ ప్రారంభోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే వెంకట్రావుకు అదే వీధిలో నివసిస్తున్న ఏడవ తరగతి విద్యార్థిని ఆవుటపల్లి నాగ శ్రావణి తమ బజారులో వీధిలైట్లు లేకపోవడంతో రాత్రివేళ ట్యూషన్ కి వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నామని తమ సమస్యను తీర్చాలని వెంకటరావును కోరింది. వెంటనే స్పందించిన ఆయన తక్షణమే సమస్య పరిష్కరించాలని గ్రామపంచాయతీ ఈవో చెన్నకేశవరావును ఆదే శించారు. శనివారం ఉదయం రంగంలోకి దిగిన పంచాయతీ సిబ్బంది సివి ల్ కోర్ట్ వీధిలో బజార్ లైట్లు బిగించి సాయంత్రానికి లైట్లు వెలిగించారు త మ సమస్య పరిష్కారం కావడంతో విద్యార్థిని ఆనందోత్సాహలు వ్యక్తం చే స్తూ ఎమ్మెల్యే వెంకట్రావుకు పంచాయతీ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

## ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ ఫెన్సింగ్ ఛాంపియన్ షిప్‌కు కీర్తి ఎంపిక



గన్నవరం, అక్టోబర్ 11, మేజర్ న్యూస్ : ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ ఫెన్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు గన్నవరం చైతన్య స్పోర్ట్స్ క్లబ్ క్రీడాకారిణి పుట్టా కీర్తి ఎంపికైనట్లు క్లబ్ కార్యదర్శి, ఫెన్సింగ్ శిక్షకులు ధనియాల నాగరాజు శనివారం పత్రికలకు తెలిపారు. ఈ నెల 7 వ తేదీ మైలవరం లక్కిరెడ్డి బాలిరెడ్డి డిగ్రీ కళాశాలలో జరిగిన కృష్ణా యూనివర్సిటీ అంతర కళాశాలల ఫెన్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో ఫోయిల్ క్రీడా విభాగంలో అసమాన క్రీడా ప్రతిభ కనబరిచి రజత పతకం సాధించి కృష్ణా యూనివర్సిటీ జట్టుకు కీర్తి ఎంపికైనట్లు నాగరాజు తెలిపారు. కాగా నవంబర్ 1,2 తేదీలలో పంజాబ్ రాష్ట్రం జలంధర్‌లో జరగనున్న ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ ఫెన్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో కీర్తి కృష్ణా యూనివర్సిటీ జట్టు తరపున ప్రాతినిధ్యం వహిస్తుందని నాగరాజు తెలిపారు. ప్రస్తుతం కేసరపల్లి వి కే ఆర్. కళాశాలలో ప్రథమ సంవత్సరం బియస్సి కంప్యూటర్స్ విద్యనభ్యసిస్తుంది. గతంలో కూడా కీర్తి స్కూల్ గేమ్స్ అండర్ 19 జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీలలో బీహార్ రాష్ట్రంలో పాల్గొని రాణించింది. ఎంపిక పట్ల కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు కీర్తి కి శిక్షణ ఇచ్చి ప్రోత్సహించిన ధనియాల నాగరాజు ను అభినందించారు..

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య నందు నందిగామ టౌన్, నందిగామ రూరల్, కంచికచర్ల, వీరులపాడు, చందర్లపాడు మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999